


# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం | 16 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 13


# స్వయంగా ఇంటికే వెళ్లి...

**కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందచేసిన మంత్రి పువ్వాడ**

**మోటార్ సైకిల్ పై పర్యటన**

**రెండు రోజుల పాటు రూ.2 కొట్లు విలువైన 202 చెక్కులు పంపిణీ**

**తమ ఇంటికే వచ్చి చెక్కును ఇవ్వడం పట్ల లబ్ధిదారుల్లో ఆనందోత్సాహాలు**

**ఖమ్మం, ఫిబ్రవరి 15(మనం బ్యూరో) :** ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మంజూరైన 202-కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను ఆయా డివిజన్లలోని లబ్ధిదారుల కుటుంబాలకు రెండు రోజుల పాటు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా మోటార్ సైకిల్ పై వెళ్లి పంపిణీ చేశారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో మంజూరైన 202 చెక్కులను రెండు రోజుల పాటు పంపిణీ చేయలనే నిర్ణయం మేరకు మంగళవారం 98, నేడు 104 చెక్కులను వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేశారు. తొలి రోజు ఉదయం 2వ టౌన్, 3వ టౌన్ నందు మొత్తం 98 చెక్కులను గాను రూ.98 లక్షలు, నేడు వన్ టౌన్, ఖననాపురం, అల్లిపురం, ప్రాంతాలలో 104 చెక్కులు మొత్తం 202 చెక్కులకు గాను రూ.2.02 కోట్ల విలువైన చెక్కులను మోటార్ సైకిల్ పై ర్యాలీగా వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు.ఆయా లబ్ధిదారులకు మంజూరైన రూ.లక్ష చెక్కతో పాటు చీర, పండ్లు అందజేశారు. దీంతో లబ్ధిదారులు తమ వద్దకే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా చెక్కును ఇవ్వడం పట్ల మంత్రి పువ్వాడ కు కృతజ్ఞతలు



తెలిపారు. తొలి రోజు ఉదయం 2వ టౌన్, 3వ టౌన్ నందు మొత్తం 98 చెక్కులను గాను రూ.98 లక్షలు పంపిణీ చేశారు. బుధవారం వన్ టౌన్, ఖానాపురం, అల్లిపురం, ప్రాంతాలలో 104 చెక్కులు మొత్తం 202 చెక్కులకు గాను రూ.2.02 కోట్ల విలువైన చెక్కులను మోటార్ సైకిల్ పై ర్యాలీగా వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు.ఆయా లబ్ధిదారులకు మంజూరైన రూ.లక్ష చెక్కతో పాటు చీర, పండ్లు అందజేశారు. దీంతో లబ్ధిదారులు తమ వద్దకే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వచ్చి స్వయంగా చెక్కును ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.





# కేసీఆర్ నామస్మరణ జపం కోసమే ఆరాటం

- ప్రజా కోర్టులో మూల్యం చెల్లించక తప్పదు
- సమయం సందర్భం వచ్చినప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులు శీనన్న గూటికి వస్తారు
- 15 నెలలు గడిచినా పరిష్కారం కానీ ధరణి సమస్యలు
- వైరా ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి

2లో

# సగం సగం పనుల సాగదీతపై కలెక్టర్ ఆగ్రహం

**- పట్టణ ప్రగతి సమీక్షలో అధికారులపై కలెక్టర్ అసహనం**

**- సమీకృత మార్కెట్లు నిర్మాణం షెడ్యూలు ప్రకారం పూర్తి చేయాలి**

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్**



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి) :** సమీకృత మార్కెట్లు నిర్మాణం సగం పనులు కాదు నూరు శాతం పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి మినీ సమావేశపు హాలులో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై మున్సిపల్ ఛైర్మన్లు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులు, డిఈలు, ఏఈలు,శానిటరీ ఇన్స్ పెక్టర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు ఎందుకుజరగడం లేదని, భయం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి ఎందుకు తాత్సారం చేస్తున్నారని పబ్లిక్ హెల్త్ డిఈ శ్రీనివాస్ ను ప్రశ్నించారు. కాంట్రాక్టరుతో ఏం సమస్య ఉంది. ఎందుకు పనులు జరగడం లేదు, ఆసక్తి ఎందుకు తగ్గిందని, ఎందుకు చలనం లేకుండా పోయిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లుతో పనులు చేపించుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్లదని, ఎందుకు చేపించు కోలేకపోతున్నారని, ఎన్ని రోజులు పనులు సాగదీస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వారాల నుండి పనులు జరగడం లేదని కారణాలు చెప్పొద్దని పనులు జరగాలని చెప్పారు. సమస్యలుంటే తన దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు. సమీకృత మార్కెట్లునిర్మాణం ఇచ్చిన షెడ్యూలు ప్రకారం పూర్తి చేయాలని చెప్పారు. మున్సిపాల్టీలలో సమీకృత మార్కెట్లు నిర్మాణం అత్యంత ప్రధానమని చెప్పారు. వైకుంఠ దామాలకు రహదారి, విద్యుత్, మంచినీరు, మరుగు దొడ్డి సౌకర్యాలుండాలని చెప్పారు. వైకుంఠ ధామాలు నిర్వహణను నింరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. మార్చి 5వ తేదీ నాటికి ఇల్లందు మున్సిపాల్టీలోఎఫ్ఎపి (ఫ్రీకల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంటు)లో గ్రీనరీ, మిషనరీ ఏర్పాటు కావాలని చెప్పారు. మణుగూరు, కొత్తగూడెంలలో ఎఫ్ఎస్ఎపి పనులు ప్రారంభించాలని చెప్పారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మున్సిపాల్టీలలో చేపట్టినపనులను త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని చెప్పారు. కొత్తగూడెం, ఇల్లందులలో బస్తీదవాఖాన పనులనుపూర్తి చేసి ఈ నెలాఖరు వరకు ప్రారంభించాలని చెప్పారు. బస్తీదవాఖానాలో సిబ్బంది కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలుపంపాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. బస్తీ దవాఖానాల్లో ఓపి సేవలు పెరగాలని చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ గురించి ప్రస్తావిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేపించుకునే విధంగా చర్యలు చేపట్టాలనిచెప్పారు. కొత్తగూడెంలో 15, ఇల్లందులో 10, మణుగూరులో 10, పాల్వంచలో 5 తెలంగాణకు క్రీడా ప్రాంగణాలుఏర్పాటు చేయాల్సి ఉందని, రానున్న 15 రోజుల్లో పూర్తి చేయాలని, గుర్తించినవి కూడా ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. స్పోర్టట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆదాయం సమకూరాలని, నిర్వహణకు ఏజన్సీలను ఎంపిక చేసేందుకుటెండర్ ప్రక్రియ నిర్వహించాలని కొత్తగూడెం మున్సిపల్ డిఈకి సూచించారు. ప్రగతిమైదానంలో ఏర్పాటు చేసినఫుట్బాల్, బాస్కెట్బాల్ కోర్టులకు బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కొత్తగూడెం మున్సిపాల్టీలో నర్సరీల్లో మొక్కలుపెంపకానికి ఎందుకు చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటి నుండి వ్యర్థాల 2లో...

# కేసీఆర్ నామస్మరణ జపం కోసమే ఆరాటం

- 9 ఏళ్లుగా సాకారం కాని తెలంగాణ ప్రజల కలలు
- ఇంకా 15 ఏళ్ల కైనా ఉమ్మడి జిల్లా ప్రజల కాళ్లు కడుగుతారా...
- ప్రజా కోర్టులో మూల్యం చెల్లించక తప్పదు
- సమయం సందర్భం వచ్చినప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులు శీనన్న గూటికి వస్తారు
- 15 నెలలు గడిచిన పరిష్కారం కానీ ధరణి సమస్యలు
- వైరా ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శ







**వైరా టౌన్, ఫిబ్రవరి 15(మనం న్యూస్) :** రాష్ట్రంలో కేవలం కేసీఆర్ నామస్మరణ జపం చేయాలనే తపన... ఆరాటం తప్ప అధికార పార్టీకి మరో ధ్యాస లేదు... తెలంగాణ సాధించిన తొమ్మిది ఏళ్ల లో ప్రజల కలలు సాకారం కాలేదు... 15 నెలలు గడుస్తున్నా ధరణి వెబ్సైట్ లో నెలకొన్న వందల సంఖ్యలో సమస్యలను పరిష్కరించాలనే ధ్యాస ప్రభుత్వానికి లేదు... కరోనా కష్టకాలం వల్ల రైతుల రుణమాఫీ చేయలేదని చెబుతున్న ప్రభుత్వం వందల కోట్ల రూపాయల నిధులతో ఒక సచివాలయం ఉండగానే మరో సచివాలయాన్ని గొప్పల కోసం నిర్మిస్తోంది... విద్యా వైద్యం సాగునీటి రంగాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది... ప్రభుత్వం మేకపోతు గాంభీర్యంతో నిజాలను నిజంగా ఒప్పుకోవటం లేదని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైరాలోని వైష్ణవి మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో జాతీయ రహదారి పక్కన బుధవారం పొంగులేటి అభిమానుల వైరా నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో పొంగులేటి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ప్రజల కలలు సాకారం కాలేదని విమర్శించారు. అధికారంలో ఉన్న నాయకులు ఈ విషయంపై ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో కేవలం కేసీఆర్ నామస్మరణ జపం చేయాలనే తపన తప్ప ప్రజల సమస్యలపై పాలకులకు కనీస దృష్టి లేదన్నారు. ధరణి వెబ్సైట్లో గత 15 నెలలుగా నెలకొన్న వందల సంఖ్యలోని సమస్యలను నేటి వరకు పరిష్కరించలేదన్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు బడ్జెట్లో కేటాయించిన నిధుల్లో 10 శాతమైన ఆయా వర్గాలకు ఖర్చు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్ మూడు లక్షల కోట్లు, నాలుగు లక్షల కోట్లు అని గొప్పలు చెప్పుకోవటానికి తప్ప తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కరోనా కారణం వల్ల రుణమాఫీ చేయలేకపోయామని చెబుతున్న పాలకులు గొప్పలు కోసం ఒక సచివాలయం ఉన్నా మరో సచివాలయాన్ని వందల కోట్లతో నిర్మిస్తున్నారని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టుకు అనుసంధానమైన రోల్లపాడు ప్రాజెక్టు కోసం 2016 ఫిబ్రవరి నెలలో శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు వ్యయం 19 వేల కోట్ల రూపాయలు కాగా గడిచిన ఏడేళ్లలో నాబార్డ్ నుంచి 6000 కోట్ల రూపాయలు తెచ్చి పనులు చేశారని వివరించారు. ఈ లెక్కల ప్రకారం రాబోయే 15 సంవత్సరాల కైనా రోల్లపాడు నిర్మించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల కాళ్లు గోదావరి జలాలతో కడుగుతారా అంటూ ఎద్దేవా చేశారు. తనకు కల్లూరు మండలంలో 40 ఎకరాల మామిడి తోట ఉందని, ఆ తోట కి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని విమర్శలు చేసే నాయకులకు కౌంటర్ ఇచ్చారు . తనకు కల్లూరు మండలంలో 20 ఎకరాల మామిడి తోట మాత్రమే ఉందని స్పష్టం చేశారు. తన ఆస్తులపై జనవరి రెండో తేదీన రెవెన్యూ అధికారులతో విచారణ చేయించిన అధికార పక్షానికి తనకి ఎంత పొలం ఉందో తెలియదా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వానికి గత నెల రోజులుగా విద్యుత్ సరఫరా లేక రైతులు పడుతున్న ఆవేదన తెలియదా అని ప్రశ్నించారు. విద్యుత్ కోసం రాష్ట్రవ్యాప్తంగా రైతులు ధర్నా చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్ సమస్య గురించి తెలిసినా ప్రభుత్వం మేకపోతు గాంభీర్యంతో నిజాలను నిజంగా ఒప్పుకోవట్లేదని విమర్శించారు. రాష్ట్రంలో సామాన్య ప్రజానీకానికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి వైద్యం అందుతుందో పాలకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. గొప్పల కోసం నామస్మరణ కోసం పాకులాడుతున్న పాలకులు తప్పదని హెచ్చరించారు. వైరా నియోజకవర్గంలో తనకు అవినాభావ సంబంధం ఉందని చెప్పారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కంటే వైరా నియోజకవర్గ ప్రజలు తనకు మరింత అండదండలుగా ఉన్నారన్నారు. వైరా నియోజకవర్గంలోని వందలాది మంది ప్రజా ప్రతిప్రనిధులు సమయం వచ్చినప్పుడు తప్పనిసరిగా శీనన్న గూటికి చేరతారని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులకు తాను భరోసా ఇచ్చానని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గం నుంచి విజయభాయి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉంటుందని శీనన్న చెల్లెలిగా ఆశీర్వదించి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోత్ విజయభాయి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, వైరా మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకాని జైపాల్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, వైరా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పొంగులేటి అనుచరులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 16వ డివిజన్‌లో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

### కార్పొరేటర్ మేడారపు ఆధ్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం



**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 15(మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని 16వ డివిజన్ లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బైక్ పై ర్యాలీగా వచ్చి కళ్యాణలక్ష్మి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో మంత్రికి కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డివిజన్ పరిధిలో 8 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను స్వయంగా వారి ఇంటికి వెళ్లి మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మేయర్ నీరజ, కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, ఆళ్ల శిరీషా అంజిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ దోరేపల్లి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు : ఎమ్మెల్యే రాములు నాయక్



**ఏన్కూరు, ఫిబ్రవరి 15(మనం న్యూస్):** వైరా నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు అందజేస్తామని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. బుధవారం వైరా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములు నాయక్ ను ఏన్కూరు మండల జర్నలిస్టులు కలిసి జర్నలిస్టుల ఇండ్లు, స్థల సమస్యలను వివరించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఏన్కూరు తహసిల్దార్ ఖాసింకు ఫోన్ చేసి తగిన స్థలం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సగం సగం పనుల సాగదీతపై కలెక్టర్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

సేకరణ ప్రక్రియనుసమీక్షించిన కలెక్టర్ నూరుశాతం జరగాలని, తక్కువ జరుగుతున్న వార్డుల్లో డస్ట్ బిన్లు పంపిణీ చేయాలని చెప్పారు.వ్యర్థాలు విక్రయాలు ద్వారా కొత్తగూడెం మున్సిపాల్టీ 2.80 లక్షలు, పాల్వంచ 3.32 లక్షలు, మణుగూరు 93 వేలు,ఇల్లందు 1.63 లక్షలు ఆదాయం సమకూరిందని హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాల్టీలలో ప్రభుత్వ భూములు పరిరక్షణకుఐరన్ ఫెన్సింగ్ వేయాలని, భూముల పరిరక్షణపై తీసుకున్న చర్యలపై నివేదికలు అందచేయాలని చెప్పారు. రహదారులచెంబడి నీళ్లు నిలవకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలపై మున్సిపల్ అధికారులు వేగం పెంచాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ ఛైర్మన్ సీతాలక్ష్మి, పాల్వంచ ప్రత్యేక అధికారి డాక్టర్ పురందర్,పాల్వంచ, ఇల్లందు మున్సిపల్ కమిషనర్లు శ్రీకాంత్, అంకుష్వలి, పబ్లిక్వాల్త్ డిఈ శ్రీనివాస్, కొత్తగూడెం తహసిల్దార్రామక్రిష్ణ, మున్సిపల్ డిఈలు, ఏఈలు, సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటేనే కేసీఆర్

**– నామాను మళ్ళీ గెలిపించుకోవాలి**

**– ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో 62 మందికి రూ.24.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కూరాకుల, నల్లమల**





**ఖమ్మం, ఫిబ్రవరి 15 (మనం బ్యూరో) :** రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ను మళ్ళీ మూడోసారి సీఎంగా గెలిపించుకోవడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలను అద్భుతంగా అమలు చేసుకోగలుగుతామని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం, కొత్తగూడెం, మధిర, పాలేరు, సత్తుపల్లి, వైరా,కామేపల్లి తదితర మండలాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ.24.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా మండలాల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూరాకుల, నల్లమల మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకం దేశంలోనే ఆదర్శవంతమైనదన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి వారం ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో పేదలకు పెద్ద ఎత్తున చెక్కులు పంపిణీ చేయడం అభినంద నీయమన్నారు. నామ లాంటి నాయకుడు మనందరికీ కావాలని, రానున్న ఎన్నికల్లో మళ్ళీ నామను గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధిని సాధించగలుగుతామని చెప్పారు. నామ నాయకత్వంలో పేదలకు నిత్యం ఏదో రూపంలో లబ్ధి చేకూరుతూనే ఉందన్నారు. నిత్యం పేదల గురించి ఆలోచించే నామ లాంటి నాయకులు నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. కేసీఆర్ మళ్ళీ మూడోసారి సీఎం అయితేనే మరిన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయని, ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. తెలంగాణ రాకముందు ఖమ్మం ఎలా ఉంది.. ఇప్పుడెలా ఉందో ప్రతి ఒక్కరం ఆలోచించాలి... ఇంత అభివృద్ధి జరిగిందంటే దానికి కారణం అభివృద్ధికారకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదలు గురించి నిత్యం ఆలోచించే నామాను రానున్న ఎన్నికల్లో మళ్ళీ గెలిపించి, పట్టం కట్టి ఆశీర్వదించి, అండగా నిలవాలన్నారు. ఇంతటి సంక్షేమ కార్యక్రమాలు గడిచిన కాలంలో ఎన్నడూ చూడలేదని, మళ్ళీ కేసీఆర్ ను, నామను గెలిపించుకుంటేనే రాష్ట్రం, జిల్లా మరింత పురోగతిని సాధిస్తుందన్నారు. నిత్యం, ప్రతి వారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పేదలకు పంపిణీ చేస్తున్నారని, ఇలా ప్రతి నెలా రెండు కోట్ల విలువైన చెక్కుల పంపిణీ జరుగుతుందని నల్లమల పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్ , పార్టీ వైరా, తిరుమలాయపాలెం మండలాల అధ్యక్షులు బాణాలు వెంకటేశ్వర్లు, బాశబోయిన వీరన్న, ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, కొణిజర్ల సొసైటీ ఛైర్మన్ చెరుకుమల్లి రవి, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, పార్టీ నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఎర్రుపాలెం సొసైటీ ఛైర్మన్ ఎం. శ్రీనివాసరావు, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేశ్, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, చింతకాని మండలం కోమట్లగూడెం మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి బాబురెడ్డి, పార్టీ నాగులవంచ గ్రామ శాఖ అధ్యక్షులు శిలివేరు సైదులు, పెద్దబీరవల్లి గ్రామ శాఖ కార్యదర్శి రెడ్డిబోయిన ఉద్దండు, రఘునాథపాలెం మండల నాయకులు ప్రొద్దుటూరు కోటిరెడ్డి, సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇన్చార్జి తాళ్ళూరి హరీశ్, నామ సేవా సమితి నాయకులు రేగళ్ల కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

# సేవాలాల్ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

**– దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం: డాక్టర్ పాపాలాల్**

**– ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ జయంతి**



**ఖమ్మం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశ భక్తిని నింపిన సంత్ సేవాలాల్ మహరాజ్ సేవలు మనందరికీ ఆదర్శనీయం..స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, ఖమ్మం నగర మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్ పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి సందర్భంగా ఖమ్మం ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సేవాలాల్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాపాలాల్ మాట్లాడుతూ ఆయనలోని పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బ్రహ్మ చర్య దీక్షలో ఉంటూ బంధాలకు దూరంగా ఉంటూ జాతి జనుల కోసం తన జీవితాన్ని అర్పించి, దేశానికి చేసిన సేవలు ఎంతో చిరస్మరణీయమన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత సేవాలాల్ కలలు గన్న తండా రాజ్యాన్ని సీఎం కేసీఆర్ నిజం చేశారన్నారు. తండాలను పంచాయతీలుగా మార్చి, తండాల అభివృద్ధికి, వారి సంస్కృతిని పరిరక్షించడం జరిగిందని తెలిపారు. బంజారాల ఆత్మగౌరవానికి తగిన గుర్తింపు లభించిందనడానికి ప్రభుత్వమే జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఉదాహరణగా పేర్కొన్నారు. బంజారాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. బ్రిటీష్ అరాచకాలకు, అన్యాయాలకు వ్యతిరేకంగా బంజారా జాతినంతటిని ఏకం చేసిన గొప్ప పోరాట పటిమ గల నాయకుడు సేవాలాల్ అని పాపాలాల్ కొనియాడారు. పరాయి పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన వీరుడిగా, సంఘ సంస్కర్తగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయారని పేర్కొన్నారు. బంజారాలందర్నీ ఒక్క తాటిమీదకు తీసుకొచ్చి, ఉద్యమించారన్నారు. బంజారా సమాజాన్ని గురు వ్యవస్థ ద్వారా దేశ భక్తులుగా, సంస్కృతి పరిరక్షకులుగా తయారు చేసిన ఘనత సంత్ సేవాలాల్ కు దక్కుతుందని డాక్టర్ పాపాలాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం, రేజర్ల గ్రామంలో గత మూడు రోజులుగా గ్రామ ఇలవేల్పుగా భావించే సత్తమ్మ తల్లి తిరుణాల మహోత్సవలు వైభవో పేతంగా జరుగుతుండగా మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారిని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలకగా, ఆలయ అర్చకులు నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏడాది గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో సత్తెమ్మ తల్లి అమ్మవారిని ఆరాధిస్తూ మహోత్సవం నిర్వహించుకోవడం అభినందనీయ విషయం అన్నారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ అందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. మహోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. అనంతరం ఆలయ ప్రాంగణములో నిర్మించినా ఫంక్షన్ హాల్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ శంకరరావు, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శిగా భీమిరెడ్డి గోపాల రెడ్డి, చింతల సురేంద్ర రెడ్డి, ఎర్ర బాబూ గొర్ల వెంకట రెడ్డి, గుర్రాల సురేష్, దేసిరెడ్డి భూమా నాగిరెడ్డి, నద్యాల వెంకట రెడ్డి, చెప్పనా సోములు, మడ్డికుంట్ల శ్రీనివాసరావు, ఖమ్మంపాటి రాంబాబు, కమనమతి రెడ్డీ సత్యనారయణ రెడ్డి, సీత రామిరెడ్డి, జక్కుల ప్రభాకర్ బొందల కోటేశ్వరరావు, కడరి శ్రీనివాసరావు, కనమతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఖంమంపాటి శివయ్య, దేసిరెడ్డీ శ్రీనివాస రెడ్డి, చింతల బాలకృష్ణ రెడ్డీ, ఖమ్మంపాటీ చెన్నరావు, యేసు బాబూ, పొదిలి సర్వేశ్వరరావు, చెప్పాల కృష్ణ, కనమతి రెడ్డి కరుణాకర్ రెడ్డి, దేసిరెడ్డు పెద్ద నాగిరెడ్డి, నాయుడు శ్రీను, పాలకుర్తి శ్రీను తదితులున్నారు.

# మానవ అక్రమ రవాణను అరికడదాం

**– సిడిపిఓ కృష్ణకుమారి**

**– ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు శిక్షణ తరగతులు**



**కల్లూరు, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** అడ్డమైన దారిలో అక్రమ సంపాదనకు కొంతమంది దుర్మార్గులు మానవ అక్రమ రవాణనే మార్గంగా ఎంచుకున్నారని, ముఖ్యంగా మహిళలనే లక్ష్యంగా జరుగుతుందని, మానవ అక్రమ రవాణాను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని సిడిపిఓ కృష్ణకుమారి అన్నారు. బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ కల్లూరు ప్రాజెక్ట్ నందు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా శిక్షణను స్థానిక స్త్రీ శక్తి భవన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా స్థానిక సీడీపీఓ కృష్ణ కుమారి హాజరై శిక్షణను జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ .ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని అన్ని వర్గాల ప్రజల సామజిక ఆర్థిక స్థితి గతులపై అవగాహనా పెంచుకొని అందరిని అప్రమతం చేయాలనీ అన్నారు. అక్రమరవాణ,లైంగిక వేధింపులకు, వారితో చేయిస్తున్న వ్యాపారానికి వ్యతిరేకంగా గత 27 సంవత్సరాలుగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని తెలిపారు. పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత ఐ సి డి ఎస్, పోలీస్, జ్యూడిషల్ డిపార్ట్మెంట్ సమన్వయంతో ఇప్పటి వరకు 26,500 మంది అమ్మాయిలను, మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో టీచర్లకు లఘుచిత్రాల ద్వారా, బృంద చర్చల ద్వారా, స్కిట్ ప్లే ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ లు 1098, 100, 181, 1930 ల గురించి తెలుసుకొని అనుసరించాలని కోరారు. తెలంగాణ ఉమెన్ అండ్ చైల్ వెల్ఫేర్ కమిషనర్ అనుమతితోనే శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ ముక్కెర సురేష్ కుమార్, ఏ సి డి పి ఓ టి రత్న, ప్రజ్వల ప్రతినిధులు శ్రావ్య, చెన్నయ్య, సూపర్ వైజర్ లు విజయలక్ష్మి, సత్యవతి, హ్యాబిమున్నిసా, రోజా, సుజాత అంగన్వాడీ టీచర్ లు, వివిధ సెక్టార్ ల నుండి పాల్గొన్నారు.

## పోషకాహార లోపాన్ని నిర్మూలించండి : జడ్పీటీసీ పైడి

**దమ్మపేట, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో ఈరోజు ప్రాజెక్టు పరిధిలోని దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో మల్లారం, మల్కారం సెక్టార్లలోని అంగన్వాడీ కేంద్రాలలో నూతనంగా మిల్లెట్ మీల్స్ కార్యక్రమాన్ని జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా పైడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని అధిగమించటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని నూతనంగా మిల్లెట్ మీల్స్ అనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సోయంప్రసాద్, సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ పసుపులేటి కృష్ణ, సూపర్వైజర్ శ్రీదేవి, సాలమ్మ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వారం లో రెండు రోజులు అనగా బుదవారం మరియు శనివారం నాడు అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణీలకు 100 గ్రామ్స్, 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు 50 గ్రాములు చొప్పున మిల్లెట్ భోజనం పెట్టడం వారిలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడం. జరుగుతోందని ఆమె తెలియజేశారు



## ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన అశ్వారావుపేట తహసీల్దార్ విల్సన్

**దమ్మపేట, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** అశ్వారావుపేట తహసీల్దార్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన విల్సన్ బుధవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మండలంలోని పలు విషయాలపై ఇరువురు చర్చించారు. అలాగే గుర్రాలచెరువు గ్రామ ప్రజలు రేషన్ తీసుకోవడం కోసం అశ్వారావుపేట రావాల్సి వస్తుండటంతో గుర్రాలచెరువులో రేషన్ అందించేలా ఏర్పాటు చేయాలని సూచించారు.



## ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ

అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శాహీన బుధవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఎస్ఐ శాహీన బొకే అందజేశారు.



## ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన కొత్తపేట కాలనీ యువకులు

, దమ్మపేట మండల కేంద్రంలోని కొత్తపేట కాలనీ యువకులు అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును వారి నివాసమైన తాటిసుబ్బన్నగూడెం(గ్రామం),లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వీధిలో ఉన్న పలు సమస్యలు పై ఎమ్మెల్యేకు వివరించారు. డ్రైనేజీలు లేక వర్షాకాలంలో ఎగువ ప్రాంతం నుండి వరద నీరు వస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీధిలో డ్రైనేజీలు నిర్మించాలని వినతి పత్రం అందచేశారు. స్పందించిన ఎమ్మెల్యే అదే సమయంలో అక్కడే ఉన్న పంచాయతీరాజ్ అధికారులను కొత్తపేట డ్రైన్స్ ఎస్టిమేషన్ వేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోపికృష్ణ, యార్లగడ్డ హరిబాబు, బొమ్మగాని చెన్నారావు, ఎడవల్లి సాయి, కేత వెంకన్న, సిద్దు, దండి వేణు, తొంటెపు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



## మంత్రి పువ్వాడను కలిసిన సొసైటీ చైర్మన్

**దమ్మపేట, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** దమ్మపేట సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు బుధవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో ముష్టిబండ సర్పంచ్ బత్తిన తిరుపతిరావు , వేపురి సురేష్ , కేవీ , కుకలకుంట రవి , బండారుపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.



# సైన్స్ పరిశోధనలే దేశాభివృద్ధికి కీలకం

**– దేశంలో ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు ఉత్తమ పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాయి**

**– తెలంగాణ కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డి.ఎస్.ఆర్. రాజేందర్‌సింగ్**

**ఖమ్మం, ఫిబ్రవరి 15 (మనం బ్యూరో) :** ఇరవై ఒకటో శతాబ్దిలో సైన్స్,టెక్నాలజీ రంగాల్లో పరిశోధనలే దేశాభివృద్ధికి కీలకమైన భూమికను పోషిస్తాయని తెలంగాణ కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డి.ఎస్.ఆర్. రాజేందర్‌సింగ్ అన్నారు. బుధవారం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మొహ్మద్ జాకీరుల్లా అధ్యక్షతన కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ సైన్స్‌డే సెలబ్రేషన్స్ – 2023 పేరిట ''గ్లోబల్ సైన్స్ ఫర్ గ్లోబల్ వెల్ బీయింగ్ '' అనే థీమ్‌తో నేషనల్ కౌన్సిల్ ఫర్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనిషేక్ (ఐఎన్‌సీఎస్‌టీసీ) డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి సహకారంతో '' ఇన్స్పిరేషనల్ సైన్స్ లెక్చర్ సిరీస్ – 2023'' లో భాగంగా తొలి రోజు ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులకు సందేశాన్నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమీషనరేట్ విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథనాన్ని పెంచేందుకు గత ఆరు సంవత్సరాల నుంచి జిజ్ఞాస విద్యార్థి కేంద్రక పరిశోధక ప్రాజెక్టుకు పోటీలను నిర్వహిస్తూ ప్రోత్సాహక బహుమతులను రాష్ట్ర స్థాయిలో అందిస్తున్నారని తెలిపారు. దేశంలో ప్రతిష్టాత్మక విశ్వ



విద్యాలయాలు ఉత్తమ పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాయని వెల్లడించారు. అనంతరం తొలిరోజు ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ లెక్చర్ ను హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. మురళీధర్‌రెడ్డి ఇవ్వగా రెండవ లెక్చర్‌ను సర్ సి.సి.రే. స్మారక ప్రసంగాన్ని హైదరాబాద్ నైపర్, కెమిస్ట్రీ అసోసియేషన్ ప్రొఫెసర్ పి. శంకరయ్య ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ బి.వి.రెడ్డి, కె.ఎస్.ఎస్. రత్నప్రసాద్, కెమిస్ట్రీ శాఖాధిపతి డాక్టర్ పి. రమేష్, అధ్యాపకులు డాక్టర్ ఎం. సుబ్రమణ్యం, డాక్టర్ శాంతికుమార్, శ్రీనివాస్, మహేష్, బాలకృష్ణ, భద్రునాయక్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సత్యవతి, వివిధ విభాగాల అధ్యాపకులు, యూజీ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తింపు కలిగిన నియంత్రిత సంస్థల నుండి

# మాత్రమే ప్రజలు రుణాలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ అనుదీప్**

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి) :** ప్రజలు గుర్తింపు కలిగిన నియంత్రిత సంస్థల నుండి మాత్రమే రుణాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఐడివోసీ, కలెక్టర్ చాంబర్ లో భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారిచే ప్రజాహితం కోసం జారీ చేయబడిన వాల్ పోస్టర్ లను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పొదుపు పాటించాలని, ఏవైనా కొనుగోలు చేసే ముందు ప్రణాళిక అవసరమని చెప్పారు. అవసరం మేరకు మాత్రమే ఖర్చు చేయాలని, పొదుపు చేసే అలవాటు చేసుకోవడం వల్ల ఆర్థిక ఇబ్బందుల బారిన పడకుండా ఉండగలమని చెప్పారు. ప్రతి ఒక్కరు సంపాదనలో కొంత భాగాన్ని భవిష్యత్ అవసరాలకు కేటాయించాలని తెలిపారు. ప్రస్తుతం అధికమవుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆన్లైన్లో ఋణాలు అందించే మొబైల్ యాప్ ల తో అప్రమత్తంగా ఉండాలని ఉండాలని చెప్పారు. సమాచారం కోసం వినియోగించే నంబర్ ను బ్యాంక్ అధికారిక వెబ్సైట్ నుండి పొందాలని, ఓ.టి.పి., సి.వి.వి., పాస్వర్డ్, పిన్, బ్యాంక్ ఖాతా, ఇతర వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని చెప్పారు. గోప్యత



పాటించాలని చెప్పారు. డిజిటల్ సేవలు సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉన్నా కూడా వాటి వినియోగంలో మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోని నియంత్రిత ఋణ సంస్థల నుండి మాత్రమే ఋణాలు తీసుకోవాలని, ఋణం తీసుకునే ముందు నియమ, నిబంధనలపై సమగ్ర అవగాహన ఉండాలని చెప్పారు. చెల్లించాల్సిన వడ్డీ, ఇతర వివరాలను తెలుసుకోవాలని, మొబైల్లో వ్యక్తిగత సమాచారాన్ని ఎవరైనా వాడేందుకు అనుమతించే ముందు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డీయం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తల్లిపాల వారోత్సవం

**దమ్మపేట, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేటలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఈరోజు ఐ.సి.డి.ఎస్ దమ్మపేట ప్రాజెక్ట్ పరిధిలోని కొత్తపేట1 సెంటరు నందు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం సందర్భంగా సిడిపిఓ జ్యోతి మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను పిల్లల ఎదుగుదలకు వారిలో రోగనిరోధక శక్తి పెరగడానికి తల్లిపాలు ఏ విధంగా ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి. శ్రీదేవి డాక్టర్ మాధురి హెల్త్ సూపర్వైజర్ రామారావు అంగన్వాడీ టీచర్లు తల్లులు హాజరైనారు



## టెన్త్ విద్యార్థులకు అల్పాహారం అందజేత

**ఖమ్మం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారంఅల్పాహారం పంపిణీ యస్.యం.సి.చైర్మన్ వేముల దేవేంద్రమ్మ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.నాగిరెడ్డి,ఉపాధ్యాయులు వి.యాదగిరి, పి.ఐలయ్య, బి. శ్రీనివాస్ రావు, డి.వి.యన్.రెడ్డి, పి.లూర్థమేరి, వి.నంద్యా, జి.పాపరావు తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

## – అసమానలతు లేని సమాసంకోసం తుదిశ్వాస వరకు పోరాడిన శేషగిరిరావు, ధర్మభిక్షం

## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి) :** కార్మిక వర్గంకోసం, పేద ప్రజలకోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దేవూరి శేషగిరిరావు 75వ వర్ధంతి, మాజీ ఎంపి, సాయుధపోరాడ యోధులు బొమ్మగాని దర్మభిక్షం 101వ జయంతిని బుధవారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులిర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడుతూ, సింగరేణి ప్రధాన కార్యాలయంలో సాధారణ ఉద్యోగిగా జీవితం ప్రారంభించిన శేషగిరిరావు నాడు నాటి బ్రిటీష్ తెల్లదొరల కార్మికుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలకు శ్రీకారం చుట్టారన్నారు. బొగ్గుగనుల్లో మహిళలు, పిల్లలతో పనిచేయించే విధాన్ని వ్యతిరేకించిన తొలితరం ఉద్యమకారుడు శేషగిరిరావు అని కొనియాడారు. సింగరేణి, ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమల్లో ఎనిమిది గంటల పనివిధానం అమలు ఆయన పోరాట ఫలితమేనన్నారు. కార్మికవర్గం, ప్రజలకోసం పోరాడిన శేషగిరావుతోపాటు ఆయనతో సహచరులు రంగయ్య, పాపయ్యలు అప్పటి రజాకార్లు బూర్గంపాడు ప్రాంతంలో కాల్చి చంపారని పేర్కొన్నారు. సమాజానికి ఎంచేయాలనుకున్నాడో దాన్ని నెరవేర్చేందుకు విద్యార్థి దశ నుంచి స్వాతంత్ర్యం అనంతరం వరకు జరిగిన విరోచిత తెలంగాణ పోరాటంలో ధర్మబిక్షం ప్రముఖపాత్ర పోషించాడని, ఎమ్మెల్యేగా, ఎంపీగా నిస్వార్ధంగా ప్రజాసేవ చేశాడని అదేవిదంగా రాష్ట్ర వ్యాపితంగా గీత కార్మికుల హక్కులకోసం నిర్విరామంగా కృషి చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్రావు, వంగా వెంకట్, కె.రత్నకుమారి, మోటపలుకుల రమేష్, కిష్టాఫర్, మాతంగి లింగయ్య, ఉమాయున్, సందబోయిన శ్రీనివాస్, రాజేశ్వర్రావు, లక్ష్మినారాయణ, షాహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# మాటూర్ హైస్కూల్ టెన్త్ విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



**మధిర, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** తెలంగాణా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు బుధవారం నుంచి పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమం మధిర మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి, ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మార్చిలో పబ్లిక్ పరిక్షలు రాయనున్న 10వ తరగతి విద్యార్థులకు అందించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీవి సాయికృష్ణమా చార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు అదనపు తరగతులు జరిగుతున్న సందర్భంగా వారికి సాయంత్రం అల్పాహారం అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా చాలా మంది పేద విద్యార్థులకు మంచి పోషక ఆహారంగా ఉపయోగపడటం వల్ల విద్యార్థులందరు చదువుపై శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలు తీసుకొని రావాలని గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి కోరారు. టెన్త్ పబ్లిక్ పరీక్షల ప్రారంభం వరకు ఈ అల్పాహారం ప్రతిరోజూ సాయంత్రం ప్రభుత్వం తెలిపిన మెనూ ప్రకారంగా విద్యార్థులకు అందిస్తామని హెచ్ఎమ్ సాయికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, కంచిపోగు ఆదాం, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, బాణోత్ బావ్ సింగ్, వేము రాములు, గుంటుపల్లి రమాదేవి,పి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** మండలం పరిధిలోని హస్నాబాద్ గ్రామపంచాయతీలో పి హెచ్ సి సుబ్లేడు వైద్య శాఖ ఆధ్వర్యంలో రెండోవ విడత కంటి వెలుగు శిబిరా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ కంటి వెలుగు వైద్య శిభిర కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ మార్మ్మల గ్రామాల్లో ఉచితంగా వైద్య శిబిరాల ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించీ అర్హులైన వారికి వైద్య చికిత్స, కళ్లద్దాలు తదితర సమాగ్రీలు ఇవ్వడం జరుగుతుందని, స్థానిక ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు కంటి వెలుగు కార్యక్రమాలపై గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని₹. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ₹కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం మన మండలంలో నూరుశాతం విజయవంతం కావాలని, ఈ వైద్య శిబిరంలో ప్రజలందరూ పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, శిబిర కేంద్రంలో సౌకర్యాలు, సదుపాయాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్నీ విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక వైద్య అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్,పిహెచ్ సీ సుబ్లేడు వైద్యాధికారి వసుంధర, స్థానిక సర్పంచ్ బొబ్బిలి భారత్ చంద్ర, కో. ఆప్షన్ సభ్యులు షేక్.సైపుద్దీన్, ఎంపీటీసీ గుగులోతు పాప నాయక్, జెడ్పీటీసీ బెల్లం. శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల.వెంకన్న, బండారు. పాపి రెడ్డీ, మాగి.బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఉష,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జెట్టివారిగూడెం పోడు సమస్యను పరిష్కరించండి

## – తహసిల్దార్కు పోడు సాగుదారుల వినతి



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** జెట్టి వారి గూడెం పోడు సమస్యను పరిష్కరించండని, అసలైన లబ్ధిదారులకు భూమి దక్కేలా చూడాలని జెట్టివారి గూడెం గ్రామస్తులు స్థానిక తహసీల్దార్ విల్సన్ కు వినతిపత్రం సమర్పించారు. జెట్టి వారి గూడెం గ్రామానికి చెందిన జెట్టి భద్రమ్మ, జెట్టి నాంచారమ్మ, మిర్యాల సీతాదేవి, జెట్టి నాగమణి, కురసం చిన్నక్క తదితరులు తహసిల్దార్, ఎంపీడీవో లను కలసి సమస్యలను వివరించడం జరిగింది. మేము 20 సంవత్సరాల క్రితం నుండే సుమారు పది ఎకరాలు భూమిని సాగు చేసుకుంటున్నామని, ఇట్టి భూమికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు మంజూరు చేస్తున్నారని తెలిసి మా పోడుభూమికి సంబంధం లేని వారు అటవీ హక్కుల గ్రామ కమిటీతో కలిసి సుమారు 40 మంది అర్హత లేకపోయినా అప్లికేషన్లు పెట్టించి సర్వే చేయించుకున్నారని, ఇట్టి విషయమై పూర్తిస్థాయి విచారణ జరిపించి మాకు న్యాయం చేయాలని వారు అధికారులు కోరారు.

# విరిగిన కరెంటు స్తంభం

## – పొంచి ఉన్న పెను ప్రమాదం



**మధిర, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని ఆత్కూర్ ఆంజనేయ స్వామి టెంపుల్ సర్కిల్ దగ్గర్లో గత కొద్దికాలంగా విద్యుత్ స్తంభం విరిగిపోయి ప్రమాదకరంగా మారిన పరిస్థితుల్లో విద్యుత్ శాఖ అధికారులు వేరొక స్తంభాన్ని ఆనుగా పెట్టి చేతులు దులుపుకున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలే హెవీ విద్యుత్ను సరఫరా చేసే లైన్ కు సంబంధించిన విద్యుత్ స్తంభం విరిగిపోయి ఉంటే అలానే నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల ఎప్పుడైనా కింద పడే ప్రమాదం పొంచి ఉందని ప్రమాదాన్ని నివారించేందుకు గ్రామ సర్పంచ్, కార్యదర్శి సమన్వయంతో సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల ద్వారా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు మీడియా ద్వారా వేడుకుంటున్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవం



**మధిర టౌన్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** సంత్ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి సందర్భంగా మధిర బంజారా కాలనీ కమ్యూనిటీ హాల్ నందు బంజారా నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని లంబాడ ,బంజారా నాయకులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. లంబాడ బంజర ప్రజల ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ మహారాజ్ అని దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మిక వేత్త సంఘసేవకుడని అణగారిన వర్గాల అస్థిరత్వాన్ని చాటి చెప్పిన గొప్ప సంఘసంస్కర్తని కొని ఆడారు.ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ చైర్పర్సన్ మొండితోక లత జయాకర్, 19వ వార్డు కౌన్సిలర్ మాధవి శ్రీను,8 వార్డు యన్నం శెట్టి అప్పారావు . తదితర వార్డ్ కౌన్సిలర్లు వివిధ వాదాల్లో ఉన్న రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# గ్లోబల్ గ్రేస్ వారి ఉచిత మెడికల్ క్యాంపు



**మధిర, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబుల్ గ్రేస్ హెల్త్ వారి సహకారంతో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి ఏర్పాటు చేసిన హెల్త్ మెడికల్ క్యాంపు కు ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ హైదరాబాద్ వారి ఈ మెడికల్ క్యాంపు మధిర లో ఉచితంగా నిర్వహించడం చాలా సంతోషకరమని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధిర మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లకు బడ్జెట్ కోట్లలో

**– వినియోగం మాత్రం వేలల్లో**

**– ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**వైరా టౌన్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :**
వైరా మండల కేంద్రములో నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన వర్గీయులతో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ మేము ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటామని, మమ్ములను బి ఆర్ ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినా మీరు మా వెంట ఉన్నారనే దైర్యం మాకు ఉందని అన్నారు. మీ కోసం ఎటువంటి త్యాగమైనా చేస్తామని అందుకు మేమంతా సిద్దంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పొంగులేటి మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ కార్పొరేషన్ లకు బడ్జెట్ ను లక్షల కోట్లలో కేటాయిస్తున్నారు కాని, వాటిని వినియోగించడం మాత్రం వేల కోట్లేనని, ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి యాప్ ద్వారా రైతులు ఇబ్బందులకు గురి అయ్యారని,రైతుల రుణమాఫీ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురై అప్పుల బాధతో మరణిస్తుంటే సెక్రటేరియట్ నిర్మాణం కోసం కోట్ల రూపాయల ఖర్చు పెట్టడం అవసరమా అని ప్రశ్నించారు.15 సంవత్సరాలు అయినా గాని సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వగలుగుతారా అంటూ..తెలంగాణ ప్రభుత్వం 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తే రైతులు పంటలు పండగ ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేసారు.వైద్యరంగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్నప్పుడు కంటే రెండు శాతం పెరిగింది అని లెక్కలు చెప్పుకోవడం తప్ప మెరుగైన వైద్యం అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు.విద్యారంగాలు మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసి విద్యను ప్రైవేటీకరణ చేస్తున్నారు కానీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంలో విఫలమయ్యారని,వీటన్నిటికీ ప్రభుత్వం సమాదానం చెప్పాలని కోరారు.అన్ని నియోజకవర్గాల కంటే వైరా నియోజకవర్గంలోనే నాకు ఎక్కువ మంది కుటుంబం ఉన్నదని అన్నారు. కనీ వినీ ఎరుగని రీతిలో ఈ ఆత్మీయ సమ్మేళ్ళనానికి హాజరైన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కారిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమం లో బానోత్ విజయభాయి, బొర్రా రాజశేఖర్, సూతకాని జయపాల్, ధార్నా రాజశేఖర్, గోసు మధు, మిట్టపల్లి నాగి,





గుమ్మా రోశయ్య, పరికపల్లి శ్రీనివాస్, రాయల పుల్లయ్య, సురేష్, వైరా మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఆకట్టుకోలేక పోయిన బానోత్ విజయభాయి ప్రసంగం.వైరా కేంద్రంగా పొంగులేటి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మెళ్లనంలో పొంగులేటి వర్గం తరపున ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ విజయబాయి ప్రసంగం జనాలని ఆకట్టుకోలేకపోయిందనే వార్తలు వినబడటం గమనార్హం.

# కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి భారీ కోత..

**– రుణమాఫీ లక్ష వరకు వెంటనే చేయాలి**

**– సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**కొణిజర్ల, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):**
కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగం కు భారీ కోత విధించింది అని దీని వల్ల ఎరువులు ధరలు విపరీతంగా పెరిగి రైతులకు భారం రెట్టింపు అవుతుంది అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. బుధవారం చింతపల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సిపిఎం కొణిజర్ల మండల కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో ఎరువులు సబ్సిడీ ఏభై వేల కోట్ల రూపాయల తగ్గించటం జరిగింది అని అన్నారు, సంప్రదాయ వ్యవసాయం వైపు రైతులను బలవంతంగా నెట్టుతున్నారని ప్రపంచ దేశాల అనుభవాలు పరిగణలోకి తీసుకొని భారతదేశంలో వ్యవసాయ రంగాన్ని కంపెనీలు పరం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు, ఇండ్ల స్థలాలు ఉన్న పేదలకు గృహ నిర్మాణం కు ఐదు లక్షల రూపాయలు అందించాలని కోరారు, సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, మండల కార్యదర్శి చెరకు మల్లి



కుటుంబరావు, సిపిఎం జిల్లా నాయకులు చింతనిప్పు చలపతిరావు, మండల కమిటీ సభ్యులు, కట్టా రాంబాబు, పుల్లూరి వెంకటేశ్వరరావు, కాటయ్య,హరిచంద్, చిన్న దానయ్య, కుమారి, సరోజినీ, సాంబయ్య, గోపయ్య, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐకు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

**అన్నపురెడ్డిపల్లి,**

**ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :**
అన్నపురెడ్డిపల్లి మండల పోలీస్ స్టేషన్ కార్యాలయం లో నూతన మండల యస్ ఐ. గా బాధ్యతలు చేపట్టిన యస్ డి షామీనాను అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వనమా గాంధీ. జిల్లా కిషాన్ సెల్ ఉపాధ్యక్షుడు చల్ల పుల్లయ్య. మండల కాంగ్రెస్ నాయకులు గోళ్ల ముత్తయ్య. ఇనపనూరి జమలయ్య. వీరబోయిన వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## పలువురిని బైండోవర్ చేసిన ఎక్సైజ్ పోలీసులు



**కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి) :**
ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండలంలో పలువురుని బైండోవర్ చేశారు. బుధవారం జూలూరుపాడు మండలం సూరారం గ్రామానికి చెందిన బానోత్ అరుణ బానోతు వెంకటేశ్వర్లు కొర్ర వీరు కొర్ర పద్మ అనే వ్యక్తులను జూలూరుపాడు తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామపంచాయతీకి 50 మంది కూలీలు తగ్గకుండా వచ్చేలా చూడాలి

**– డిఆర్డిఓ మధుసూదన్ రాజు**



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :**
ప్రతి గ్రామ పంచాయతీకి 50 మంది కూలీలు తగ్గకుండా పనులకు వచ్చేలా చూడాలని డిఆర్డిఓ మధుసూదన్ రాజు గారు కోరారు.ఈరోజు పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది,గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబ వంద రోజులు పూర్తి చేసుకునేలా చూడాలని,కూలీలు కనీసం 6 గంటలు పని చేసి 257 రూపాయలు వేతనం అందేలా పని చేయించాలని,ఉదయం మధ్యాహ్నం ఆన్లైన్లో హాజరు పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎంపీఓ నారాయణ,ఏపీవో ఘోరండ్ల రంగా, ఈసీ పుల్లయ్య,గ్రామపంచాయతీ కార్యదర్శులు,క్షేత్ర సహాయకులు,సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే మధిర పట్టణాభివృద్ధి

**– గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**



**మధిర, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే మధిర పట్టణాభివృద్ధి జరిగిందని జడ్పీ చైర్మన్, బీ.ఆర్.ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు .మధిర మున్సిపాలిటీ పరిధిలో పట్టణ పార్టీ ఆధ్వర్యం లో బుధవారం జరిగిన గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత తో కలసి ఆయన పాల్గొన్నారు .అందులో భాగంగా 11,12,22 వార్డుల్లో మార్నింగ్ వాక్ చేస్తూ ఆయా వార్డుల్లో మొత్తం కలియ తిరిగారు. ఆ వార్డులో ఉన్న సమస్యల పరిష్కారం తో పాటుగా చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ప్రజల తో ఆయన నేరుగా చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.30 కోట్ల రూపాయలు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రజలంతా మద్దతుగా ఉండాలని కోరారు ప్రజలందరి అభిప్రాయాలను భాగస్వామ్యం చేస్తూ వారి సహకారంతో మధిర పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఇప్పటికే ప్రజలకు ఉపయోగపడే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం సహా ట్యాంక్ బండ్, 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. పట్టణంలో పలు చోట్ల పార్కులు ఏర్పాటు చేసుకున్నామని సెంట్రల్ డివైడర్ తో పాటుగా లైటింగ్ సహా అంబేద్కర్ సెంటర్ ను సుందరికరణ చేశామని గుర్తు చేశారు 11,12,22 వ వార్డుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ నరేష్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, వార్డు కౌన్సిలర్లు గద్దల మాధురి నాని, యన్నం శెట్టి అప్పారావు,అరిగే శ్రీనివాసరావు, కరివేద సుధాకర్ రావు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి పరీక్షలో ఫెయిల్ అయితే అది టీచర్ ఫెయిల్యూర్ గానే పరిగణించాలి

## – జిల్లా కలెక్టర్ అనుదీప్




**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి) :** విద్యార్థి పరీక్షలో ఫెయిల్ అయితే అది టీచర్ ఫెయిల్యూర్ గానే పరిగణించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ స్పష్టం చేశారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో 10వ తరగతి పరీక్షలు, యు డైస్ ప్లస్, ఆధార్ నమోదు, మన ఊరు మన బడి కార్యక్రమాలపై సెక్టోరల్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, తొలిమెట్టు మండల నోడల్ అధికారులు, అన్ని ప్రభుత్వ, లోకల్ బాడీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలని చెప్పారు. నూరు శాతం ఫలితాలు సాధనకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం ఫలితాలను బేరీజు వేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని ఎం ఈ ఓలను ఆదేశించారు. విద్యార్థులకు నమూనా పరీక్షలు నిర్వహించి పరీక్షలంటే బిడియం లేకుండా సన్నద్ధం చేయాలని చెప్పారు. జిలాల్లో 334 పాఠశాలలకు చెందిన 6074 మంది బాలురు, 6416 మంది బాలికలు మొత్తం 12490 మంది పరీక్షకు హాజరవుట్జున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 3 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరుగనున్నాయని చెప్పారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అల్పాహారం అందించుటకు 20 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 80.8 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించాలని చెప్పారు. గత సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. శ్రద్ధ చూపిస్తే ఫలితాలు వస్తాయని, గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మన జిల్లా 29 వ స్థానంలో నిలిచిందని ఈ దఫా మెరుగైన స్థానం సాధించాలని చెప్పారు. గత సంవత్సరం తక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చాలెంజ్ గా తీసుకొని ఈ సంవత్సరం నూటికి నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని ఆయన చెప్పారు. 10వ తరగతి పరీక్షల్లో భద్రాద్రి జిల్లా టాప్ లో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని కృషి చేస్తే తప్పక మంచి ఫలితాలు సాధిస్తామని ఆ బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని ఆయన పేర్కొన్నారు. పరీక్ష లంటే భయం లేకుండా విద్యార్థులకు ధైర్యాన్ని నింపాలని ఆయన చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధనకు సిబ్బందితో సమావేశం నిర్వహించి మన పిల్లలాగా కృషి చేస్తే ఫలితాలు సాధిస్తామని ఆయన పేర్కొన్నారు. విద్యారు ధ్లకు మంచి జీవితాన్ని ఇవ్వాలంటే ఆ బాధ్యత ఉపాధ్యాయుడు పైన ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 2005లో తను 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధం అయిన సందర్భాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. వ అన్ని పాఠశాల విద్యార్థులు ఆధార్ ఎన్రోల్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని,విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలని చెప్పారు. ఖచ్చితంగా భోజన ప్రమాణాలను పెంచాలని, తప్పనిసరిగా మెనూ ప్రకారం భోజనం అందించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తన పర్యటనల్లో పాఠశాలల్లో భోజనం చేస్తానని, లోపాలుంటే ప్రదానోపాధ్యాయులు, ఎంఈఓ లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. మన ఊరు మనబడి పనుల ప్రగతిని సమీక్షించిన కలెక్టర్ ఎంపిక చేసిన 46 మోడల్ పాఠశాలలో అన్ని పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి పాఠశాలలో గ్రీనరి, లాన్ ఏర్పాటు చేయుటకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. మార్చి 25 వరకు నిర్దేశించుకున్న విధంగా అన్ని పాఠశాలలో పనులు పూర్తిచేయు విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. పనులు వేగంగా జరిగేందుకు నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. మన ఊరు మనబడి పాఠశాలల పనులపై ఈ నెల 28, మార్చి 15, 25 వరకు జరగాల్సిన పనులపై కార్యచరణ నివేదిక ఇవ్వాలని ఆయన ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. యధా విధిగా పనులు జరుగుతున్నాయని నిర్లక్ష్యం వహిస్తే జాప్యం జరుగుతుందని, నిరం తర పర్యవేక్షణ చేస్తూ పనుల్లో వేగం పెంచా లని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్, మన ఊరు మనబడిపర్యవేక్షణ ఇంజినీరింగ్ అధికారులు, అన్ని మండలాల ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత



**కల్లూరు, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విశ్వాసనీయ సమాచార మేరకు స్థానిక ఎస్సు పి రఘు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్ఐ రఘు చెప్పిన వివరాలు ప్రకారం తల్లాడ మండలం కలకోడిమ గ్రామపంచాయతీకి చెందిన ఆచంటి భరత్(35) ,నరుకుళ్ళ నవీన్(30), జంపాల కృష్ణ(35), తిరువూరు నియోజకవర్గం మునుకుళ్ళ వాసి రామ కనకాచారి(45) కలిసి కలకోడిమ నుండి బొలెరో ట్రాలీ ఏపీ 20 డబ్ల్యూ 2144 వాహనంలో 27నర క్వింటాలు 55 బ్యాగులతో ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గానికి తరలిస్తున్న సమయంలో విశ్వాసి సమాచారం ప్రకారం కల్లూరు మండలం పెద్ద కోరుకోండి గ్రామపంచాయతీ నందు పట్టుకోవడం జరిగింది. అనంతరం స్టేషన్ కు తరలించి బాధితులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు

# ఎర్రమల సావిత్రమ్మకు నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు

**కొణిజర్ల, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** కొణిజర్ల మండలం సిద్దిక్ నగర్ గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎర్రమల సావిత్రమ్మ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చెరకు మల్లి కుటుంబరావు, రైతు సంఘం జిల్లా నాయకులు చింతనిప్పు చలపతిరావు, గద్దలగూడెం పంచాయతీ సర్పంచ్ పుల్లూరి వెంకటేశ్వరరావు, బేగ్ రోషన్, సంక్రాంతి నర్సయ్య, సావిత్రమ్మ కుమారులు రైతు సంఘం మండల కార్యదర్శి మాధవరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి కాటయ్య, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పది విద్యార్థులకు అల్పాహారం



**కల్లూరు, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో అధికారికంగా పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడం జరిగిందని ప్రారంభ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 89 మంది విద్యార్థులు విద్యను అభ్యసించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 34 రోజులు పాఠశాల పని దినాల నిర్వహణలో భాగంగా ప్రతి విద్యార్థికి 15 రూపాయల చొప్పున ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల సమయంలో అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కల్లూరు మండల ఎంపీపీ బీరవల్లి రఘు, మాజీ జడ్పిటిసి మేకల కృష్ణ, జిల్లా కోఆప్షన్ మెంబర్ షేక్ ఇస్మాయిల్, మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ కమ్లి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు మంచి బలవర్ధకమైనటువంటి ఆహారాన్ని అందించాలని పల్లి ఉండలు, నువ్వులు ఉండలు, బనానా బాయిల్ ఎగ్ మిక్స్డ్ ఉండదు. ఐరన్ స్ట్రెంత్ పుష్కలంగా ఉన్నటువంటి ఆహారాన్ని అందించాలని ఎంపీపీ బీరవల్లి రఘు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడిపర్తి మాధవరావు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు 10/10 తెచ్చుకోవటానికి కృషి చేయాలని 10/10 వచ్చినటువంటి విద్యార్థులకు 5000 రూపాయలు బహుమతి షేక్ కమ్లి ప్రకటించడం జరిగింది. ఈ ప్రోగ్రాం తెలంగాణ ప్రభుత్వం అఫీషియల్ గా ఏర్పాటు చేసినటువంటి అల్పాహార ఏర్పాటు చేసినటువంటి దానిని పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ఉపయోగించుకొని మంచి ప్రవర్తన కలిగి మంచి మార్కులు పొందాలని సూచించి ఆశీర్వచనాలు అందించడం జరిగింది.

# దశాబ్దాల కిందటే లంబాడి ప్రజలకోసం పోరాడిన సేవాలాల్

## – సర్వమానవ సమానత్వమే సేవాలాల్ తత్వం



**కారేపల్లి, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** బంజారా ప్రజల మనుగడ కోసం పోరాడుతున్న వారిని సంఘవిద్రోహులుగా గుర్తిస్తే, ఆ అణిచివేత లోనుండి లంబాడా ప్రజల కోసం పోరాడిన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని సింగరేణి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల కార్యాలయం వద్ద సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలు బిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్రపఠానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. సేవాలాల్ మహారాజ్‌కు ఇష్టమైన పాయసం, చుర్మోను పొయ్యిలో వేసి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వమానవ సమానత్వం, అహింసా సిద్దాంతాలను నమ్మిన సేవాలాల్ దేవుడికి మరోరూపంగా బంజారాల సంస్కరణకే జన్మించాడని చెప్పడానికి చరిత్రలో బలమైన ఆదారాలు ఉన్నాయన్నారు. సేవాలాల్ మహారాజ్ మహిమల గురించి తెలుసుకున్న నిజాం రాజు మరణించిన తన ఏనుగు బ్రతికించాలని పెట్టిన పరీక్షల్లో అందరూ చూస్తుండగా ఆశ్చర్యకరంగా ఏనుగును బ్రతికించాడన్నారు. తన బోదనలతొ లంబాడీలను జాగృతం చేస్తూ ముందుకు తీసుకుని వెళ్ళిన మహనీయుడని కోనియాడారు. ప్రతిఒక్కరూ సేవాలాల్ సిద్దాంతలకు అనుగుణంగా సమాజాంలో లంబాడీల ఔన్నత్యాన్ని పెంపోందించాలిని కోరారు. భారతదేశంలో సుమారు 10కోట్ల మంది జనాభా ఈ వేడుకలు జరుపుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అధికారికంగా సేవాలాల్ జయంతి వేడుకలు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మాళోత్ శకుంతలకిశోర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, బిసి, యూత్‌సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి రఘు, సోసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, రోశయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్‌నాయక్, ఎంపిటిసి బాణోత్ రమేష్, సర్పంచ్‌లు మాళోత్ కిశోర్, సక్రు, నాయకులు ముత్యాల సత్యనారాయణ, అజ్మీరా వీరన్న, బాణోత్ వీరన్న, తోగరు శ్రీను, సక్రు పాల్గొన్నారు.

# ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ స్వపక్షంలోనే విపక్షం

– ఓ కొలిక్కి రాని అసమ్మతి వర్గ కౌన్సిలర్ల వ్యవహారం
– దమ్మలపాటి వెంకటేశ్వరరావు రాజీనామా ఈ సమస్యకు పరిష్కారం అంటున్న అవిశ్వాస తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు
– ఎవరు తాత మధు... ఆయనకు మాకు... సంబంధం ఏమిటి



**ఇల్లందు, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :**
ఇల్లందు మున్సిపల్ పరిధిలో గత కొంతకాలంగా మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు కి కౌన్సిలర్లకు పొంతన కుదరక దమ్మలపాటి వెంకటేశ్వరరావు వ్యవహార శైలి సరిగా లేదంటూ గత సంవత్సర కాలం నుండి స్థానిక ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కు హ్యూమన్ రైట్స్ లో కూడా కంప్లైంట్ చేసిన ఫలితం శూన్యం కావడంతో అవిశ్వాస తీర్మానానికి పూనుకున్నామని రాజీనామా చేసేంతవరకు పోరాటం ఆగేది లేదని విశ్వాసం తీర్మానానికి సిద్ధమైన కౌన్సిలర్లు బుధవారం తమ ఆవేదన వ్యక్తం చేస్తు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కి, ఐ.టి శాఖ మాత్యులు కేటీఆర్ కి, రవాణాశాఖ మాత్యులుపువ్వాడ అజయ్ కుమార్ కి, టిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కుచేతులు జోడించి ఇల్లందుకు చెందిన 18 మంది ఎస్సీ ఎస్టీ బీసీ కౌన్సిలర్ల విన్నపము !గత సంవత్సరము కాలం నుండి మా చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరు ( డి.వి చేస్తున్న అక్రమాలు, అవమానాలు, అహంకారం భరించలేక ఎవరికి చెప్పాలో తెలియక ఆందోళన చేస్తుంటే, ఎవరు పట్టించుకోకపోగా మేముడబ్బులకు అమ్ముడుపోయామని మా పై నిందలు వేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. మేము సూటిగా కొన్నిప్రశ్నలు అడుగుతాము వాటికి సమాధానం చెప్పండి.ఎమ్మెల్సీ తాతామధుది మా ఇల్లందా? లేదా వారి అత్తగారి ఊరు ఇల్లందా? లేదా వారు ఇక్కడచదువుకున్నారా? లేదా వారి గ్రామానికి మా ఇల్లందు ఆనుకొని ఉన్నదా? కాదు కదా! కనీసం మా జిల్లాకు డి ఆర్ ఎస్పార్టీకి జిల్లా అధ్యక్షుడు కాదు కదా? ఇక్కడ ఉన్న ప్రజలతో కానీ, నాయకులతో కానీ మీకు సత్సంబంధాలు ఏమైనాఉన్నాయా? లేవు కదా! మీరు చెప్తే 10 ఓట్లు అయినా పడ్డాయా? కాదు కదా! కేవలం మీ సామాజిక వర్గానికిచెందిన డివి ని చైర్మన్ చేయాలని ( చీకటి ఒప్పందం) కోసం ఇల్లందుకు వచ్చారన్నది వాస్తవం కాదా!మీకు చైర్మన్ డివి కు మధ్యల ఇక్కడ ఉన్న సంబంధం ఏమిటి ఎందుకు అంటున్నామంటే చిన్న పిల్లవాడిని పిలిచి 10 రూపాయలు కావాలా? 100 రూపాయలు కావాలా? అంటే 100 రూపాయలు అడుగుతాడు, 10రూపాయలు తీసుకోడు. అలాగే ఇక్కడ 18 మంది కావాలా? 1 (ఒక్కరు కావాలా? అని అడిగితే, 1(ఒక్కరు)కావాలని, 18 మంది వద్దు అని మీరు ప్రవర్తిస్తున్నారు.ఇక్కడి ప్రజలు అనుకుంటున్న మాట మా మాటగా చెప్తున్నాము. మీరు మీ జిల్లాని, మీ నియోజకవర్గాన్నివదిలేసి కేవలం ఇల్లందుకే రావటం ఇల్లందు మీదనే మీ దృష్టి ఉంచటం అంటే ఇక్కడ మీకు డివి కి మధ్యన(కమీషన్ల ఒప్పందం) ఉన్నది అని భావించాల్సి వస్తుంది. మా ఎంఎల్ఏ పనిని ఎం.ఎల్.ఎ చేయనియకుండామీరు చెప్తే చేసే విధంగా చేస్తున్నారు. మా జిల్లా అధ్యక్షుడు చేయాల్సిన పని మీరు చేస్తున్నారు. ఎందుకు మీకుఇంత ప్రత్యేకమైన దూల (కత్తికి లేని దురద కందకు ఎందుకు). మీరు చాలా సందర్భాలలో అన్న మాట (పొంగులేటి, కోరం కనకయ్య, మడత వెంకట్ గౌడ్ లను ఉద్దేశించి)వ్యక్తులు ముఖ్యం కాదు పార్టీ ముఖ్యం అని, మరి మా ఇల్లందు చైర్మన్ డివి విషయంలో వ్యక్తి ముఖ్యం, మీరు కాదు, పార్టీ కాదు అన్న చందంల వ్యవహరిస్తున్నారు అన్నది వాస్తవం కాదా అధ్యక్షా? మీరు నిజంగా బి ఆర్ ఎస్ పార్టీ గెలుపు కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటిల కోసం ఉన్న వ్యక్తి అయితే ఈ సమస్యపరిష్కారం చేయదల్చుకున్న వారే అయితే నాలుగు సార్లు సమావేశం పెట్టినా కానీ సమస్య ఎందుకు పరిష్కారంచేయలేదు. పోగా మా ఇండ్ల ముందు ధర్నాలు చేయించి కోడిగుడ్లతో కొట్టిస్తారా? మేము బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లము కాదా? వేరే పార్టీ వాళ్ళమా? తెలంగాణ ఉద్యమకారులం కాదా?కానీ మీరు మీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని కాపాడుకుంటూ మీ చీకటి ఒప్పందాన్ని ముందుకుతీసుకెళ్తూ బి ఆర్ ఎస్ పార్టీకి మా ఎం.ఎల్.ఎ హరిప్రియమ్మకు నష్టం కల్గించే విధంగా ఎంతకైనా తెగించే ఉద్దేశ్యంతో ఉన్నారు. అని అర్థమవుతుంది.చివరిగా మీకు ఒక్క మాట చెప్పదల్చుకున్నాము మీరు మా ఎం.ఎల్.ఎ హరిప్రియమ్మ మేలు కోరే వారైతే బి ఆర్ ఎస్ పార్టీని రక్షించే వారైతే వెంటనే డివి తో రాజీనామా చేయించండి. లేదంటే మీ చీకటి ఒప్పందం నిజమని ఇల్లందునియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా పట్టణ ప్రజలు నమ్మవల్సివస్తుంది.కాదు కూడదు అని అవిశ్వాస తీర్మానం పెట్టిన మాపై ఏ ఒక్కరిపై అయిన ఎటువంటి చర్యలు (పార్టీ పరమైనక్రమశిక్షణ చర్యలు) తీసుకున్నా కానీ మూకుమ్మడి రాజీనామాలు చేయుటకు సిద్ధంగా ఉన్నామని తర్వాత జరిగేపరిణామాలన్నింటికి మీరే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని తెలియజేస్తున్నాము.

# గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోతే ఆత్మహత్యలు శరణ్యం

## – ఎంపీఓకు వినతి పత్రం అందజేస్తున్న సర్పంచులు

**బోనకల్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :**
మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బోనకల్ మండల సర్పంచులు గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆళ్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు భాగం శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిధులు లేక అనేక అనేక ఇబ్బందులు పడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ ను కూడా పని చేపించే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు డబ్బులు లక్షల లక్షలకు వడ్డీలకు తెచ్చి పెట్టిన కనీసం ఏ ఒక్క రూపాయి కూడా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు చెల్లించలేదని నిధులు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున మండల కేంద్రాల్లో జిల్లా కేంద్రాలలో సమ్మెలు నిర్వహిస్తామని మండలంలో మోటమర్రి కలకోట రాపల్లి బ్రాహ్మణపల్లి గ్రామాలకు మంచినీరు సరఫరా అందడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసినామంటూ చేతులు దులుపుకుంటున్నాయని గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోతే ఆత్మహత్యలు శరణ్యమని తెలియజేశారు అనంతరం ఎంపీ ఓ కు వినతి పత్రం అందజేశారు ఆయన మాట్లాడుతూ మీ సమస్యలను మా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని గ్రామపంచాయతీలకు నిధులు విడుదల అయ్యే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద బీరువల్లి సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ మోటమర్రి సర్పంచ్ కేతినేని ఇందు చిలక వెంకటేశ్వర్లు మర్రి తిరుపతిరావు భాగం శ్రీనివాసరావు దారెల్లి నరసమ్మ సాదినేని సరస్వతి సిపిఎం మండల కార్యదర్శి నాయకులు దొండపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## మందిర ప్లాటినమ్ (70 వ) వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న డా.కోట రాంబాబు



**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :**
ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో మందిర ప్లాటినమ్(70వ) వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై సంఘస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి) :**
జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం వైరా నియోజకవర్గ శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆదేశానుసారం, బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు పొన్నెకంటి సతీష్ మాట్లాడుతూ, బంజారాల ఐక్యత కోసం, బంజారా ప్రజల శ్రేయస్సు కోసం మారెమ్మా తల్లి ఆశీస్సులతో ఈ పుడమి పై జన్మించిన మహాత్ముడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ లావుడియా సోనీ, మండల ఉపాధ్యక్షుడు ఎస్కే మైబు , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పనితి వెంకటేశ్వర్లు, మోదుగు రామకృష్ణ, రామిశెట్టి నాగేశ్వరావు, తాలూరి రామారావు, పోతురాజు నరసింహారావు, మాడుగుల నాగరాజు, పేరయ్య, కాకటి నరసింహారావు, ప్రభాకర్, పార్టీ నాయకులు, అభిమానులు, బంజారా సోదరులు పాల్గొన్నారు.

## కేఎల్ఆర్ ఫిజియోథెరపీ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా ఫిజియోథెరపీ క్యాంప్



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :**
పాల్వంచ లోని కె ఎల్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ కె లక్ష్మారెడ్డి ఆశీస్సులతో విద్యాసంస్థల చైర్ పర్సన్ కె నాగమణి ఆధ్వర్యంలో కేఎల్ఆర్ ఫిజియోథెరపీ కళాశాల వారు ఉచిత మెగా ఫిజియోథెరపీ క్యాంపులు పాల్వంచలోని పలు కాలనీలలో నిర్వహిస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా కేఎల్ఆర్ విద్యాసంస్థల చైర్ పర్సన్ కె నాగమణి మాట్లాడుతూ పాలవంచలోని ప్రతిరోజు పలు కాలనీలలోని ఉచితంగా ఫిజియోథెరపీ మెగా క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎంతోమంది పేదవారు వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని అలాంటి వారికి మేము అందించే వైద్య సేవలు పక్షవాతం,మోకాళ్ళ నొప్పి,కీళ్ల నొప్పి,మెడ నొప్పి,వెన్నుపూస నొప్పులు మొదలగు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ ఉచిత మెగా ఫిజియోథెరపీ క్యాంపులకు వచ్చి వైద్య సేవలు వినియోగించుకోగలరని తెలియజేశారు అంతేకాకుండా కేఎల్ఆర్ పిజియోథెరపీ కళాశాలలో ప్రతిరోజు కూడా అధునాతన పరికరాలతో పరీక్షించి ఉచితంగా వైద్యం అందిస్తామని తెలియజేశారు.పట్టణంలోనే కాక చుట్టుపక్కల ప్రాంతాలలో కూడా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని కావున ప్రజలు సహకరించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# మితిమీరిన వేగమే.. ప్రమాదానికి కారణమా...?



**కల్లూరు, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** మితిమీరిన వేగంతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే కు మట్టిని అందిస్తున్న టిప్పర్లు. మండలంలో వెన్నవెల్లి గుట్ట నుండి గ్రీన్ ఫీల్ హైవే లింగాల నుండి వేస్తున్న రహదారికి వస్తున్న టిప్పర్లు ఎక్కడ ,ఏ ప్రమాదానికి గురిచేస్తాయోనని రోడ్డుపై వస్తున్న వాహనదారులు, పాదచారులు భయాందోళనతో తిరుగుతున్నట్లు మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే చాలామంది ప్రమాద బారి నుండి స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. బుధవారం వెన్నవల్లి గ్రామానికి చెందిన అంగడాల సందీప్ కుమార్ (22) ,తండ్రి ముత్తయ్య పెద్దకోరుకోండి నుండి వెన్నవల్లి వస్తుండగా వెన్నవల్లి గుట్ట నుండి మట్టిలోడుతో అతి వేగంగా రావడంతో టూ వీలర్ పై వస్తున్న సందీప్ కుమార్ అయోమయంలో ఉండగానే టిప్పర్ ఢీ కొట్టడం జరిగింది. అతని కుడికాలు పాదం పూర్తిగా నుజ్జు నుజ్జయినది. అంగడాల సందీప్ కుమార్ హైదరాబాదులో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు సెమిస్టర్ పరీక్షలు అయిపోవడంతో సెలవులకు స్వగ్రామం వెన్నవల్లి జరిగిందని ప్రమాదం జరగకుంటే బుధవారం మరల తిరిగి కాలేజీకి వెళ్లాల్సి ఉంది. కానీ అనుకోకుండా కాలేజీకి వెళ్లాల్సిన తన కుమారుడు అవిటివాడిగా విగాధ స్థితిలో కనిపించడంతో బోరున విలపిస్తున్నారు. ఈ ప్రమాదం కంటే ముందే వెన్నవెల్లి, పెద్ద కోరుకుండి గ్రామాల్లో పలు ప్రమాదాలు తప్పిపోయాయని స్థానికులు అంటున్నారు. విచ్చలవిడిగా అతివేగంతో తోలుతున్న డ్రైవర్లకు కొంతమందికి డ్రైవింగ్ లైసెన్ లు కూడా లేవనే రూమర్లు వినిపిస్తున్నాయి. ఈ అదుపు లేని వేగానికి అధికారులు అడ్డుకట్ట వేయకపోతే గ్రీన్ ఫీల్ హైవే అయ్యేసరికి ఎంతోమంది ప్రాణాలను బలి తీసుకునే అవకాశాలు లేకపోలేదని అంటున్నారు. ప్రజల క్షేమం దృష్ట్యా ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రజలకు న్యాయం జరిగేలా చేయాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్సులు లేని డ్రైవర్ లు ఉంటే వారిని అదుపులోకి తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# ప్రజల్లో ఆత్మవిశ్వాసం కల్పించేందుకు హాత్ సే హాత్ జోడోయాత్ర

## – రాయల నాగేశ్వరరావు



**తిరుమలాయపాపాలెం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో మండలం లోని సుబ్లేడు గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పిసిసి పాలేరు ఇంచార్జ్ రాయల్ నాగేశ్వరరావు గ్రామంలో గడప గడపకు వెళ్లి బిజెపి టిఆర్ఎస్ ల వైఫల్యాల గురించి, వారు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఈ ప్రభుత్వ హామీలు మాటలకే పరిమితమయ్యాయని అధికార పార్టీలని దుయ్యబట్టారు. రాబోయే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని అధికారులంలోకి తీసుకొచ్చే బాధ్యత ప్రజలపై ఉన్నదని ప్రతి గడపగడపకు తిరుగుతూ వారికి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మళ్లీ కాంగ్రెస్ని ఆదరిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. హాత్ సే హాత్ జోడో యాత్రతో ప్రజల కు మరింత చేరువై కాంగ్రెస్ పార్టీని తీసుకొస్తున్నామన్నారు . కేంద్ర, రాష్ట ప్రభుత్వాల వైఫల్యాలను చార్జీషీట్ల రూపంలో ప్రతీ గడప గడపకు చేరవేసి ప్రజల్లో విశ్వాసం కల్పిస్తామన్నారు. రాష్టంలో మద్దతు ధర లభించక రుణమాఫీ కాక రైతులు అప్పుల్లో కురుకపోయి ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లా నాయకుడు మందడి ఇజ్రాయిల్, ఉన్న రాజశేఖర్, భాజా సత్యనారాయణ, పొట్ల కిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లంజపల్లి శ్రీను, వనవాసం జైపాల్ రెడ్డి, పిడమర్తి రాజేష్ ఎన్ ఎస్ యు ఏ జిల్లా ఉపాధ్యక్షుడు జి మోహన్,సుబ్లేట్ మాజీ సర్పంచ్ భూక్య వీరన్న, బ్రహ్మయ్య, వేల్పుల శ్రీను, చిరంజీవి, పోలే పొంగు కన్నయ్య, పోలే పొంగు వీరస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సేవాలాల్ మహారాజ్ జయంతి సంబరాలు

## – సేవాలాల్ మహారాజ్ యువ పురుషుడు, సకల జనుల ఆరాధ్య దైవం – బీజేపీ యువ నేత బీపీ నాయక్



**బోనకల్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి సందర్భంగా రాష్ట్ర గిరిజన మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన భోగ్ బండార్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వైరా నియోజకవర్గ నాయకులు బిపి నాయక్ అటవీ భూ సంరక్షణ రాష్ట్ర కన్వీనర్ భూక్య శ్రీను సహచర మిత్రులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ లంబాడి భాషకు లిపి లేకపోయినా కూడా భారతదేశంమంతట గిరిజనుల ఐక్యత కోసం మరియు గిరిజన జాతి అభివృద్ధి కోసం ఆచార సాంప్రదాయాన్ని కాపాడడం కోసం చేసిన కృషి వల్ల ఆయన యుగపురుషుడయ్యాడని అలాగే సేవాలాల్ మహారాజ్ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఆయన సకల జనులందరికీ ఆరాధ్య దేవుడని కొనియాడారు.

# నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బొడ్డు. శ్రీను – రామసీత కుమార్తె శ్రీలత వివాహ వేడుకకు ఈరోజు ఎమ్మెల్యే సండ్ర. వెంకట వీరయ్య గారు హాజరై నూతన వధువు ను ఆశీర్వాదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట బి. ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం. వీరమోహన్ రెడ్డి, గొల్లగూడెం సర్పంచ్ . వెంకట్, సత్తుపల్లి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కోడూరు. వీరకృష్ణ,బి. ఆర్. యస్ మండల నాయకులు బొడ్డు. వెంకటేశ్వర రావు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ పెరిక. నాగేశ్వరావు, ఎంపీటీసీ అదూ రి. వెంకటేశ్వర్లు,యస్.సి. సెల్ మండల ప్రధాన కార్యదర్శి వరపర్ల. ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ బాధ్యతలు స్వీకరించిన కస్తూరి



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి15(మనంన్యూస్) :** పాల్వంచ పోలీస్ స్టేషన్లో ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న 2002 బ్యాచ్ కి చెందిన కె. కస్తూరి ఏఎస్ఐ గా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా పాల్వంచ సిఐ ఎం. నాగరాజు ,పాల్వంచ టౌన్ ఎస్ఐలు కె.నరేష్, జి. ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ నాగబిక్షం పోలీస్ సిబ్బంది అభినందించారు. ప్రజల పట్ల బాధ్యతగా అంకితభావంతో పనిచేసి మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా సంతు సేవాలాల్ జయంతి



**కూసుమంచి ఫిబ్రవరి 15(మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గం కూసుమంచిలో స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి మండలంలో జరిగిన సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి ఉత్సవాలకు ఎంపీపీ బానోత్ శ్రీనువాస్ నాయక్, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రామ్ కుమార్ నాయక్, వెంకట్రామ్ కలిసి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్. పూజకార్యక్రమాలలో పాల్గొన్నార. ఈ సందర్బంగా ఎంపీపీ బానోత్ శ్రీనవాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ బంజారా జాతి శ్రేయస్సు కొరకై పుట్టిననారని. వారి బోధనలు ఒక్క బంజారా జాతికే కాకుండా హిందూ సమాజ శ్రేయస్సుకు ఎంతో దోహదపడ్డాయని అన్నారు, వారు చూపిన శాంతి, అహింస మార్గం అందరికి ఆదర్శనీయం అని వారి మార్గదర్శకత్వంలో నడచుకొని గిరిజనుల అభ్యున్నతికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ ఆశయాల మేరకు గిరిజన జాతి ఔన్నత్యానికి మన వంతు కృషి మనం చేద్దాం అని ప్రతిజ్ఞ చేశారు. వారు చెప్పినట్లుగా మగ, ఆడ అని తేడా లేకుండా బిడ్డలను చదివించి వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలని, పిలుపునిచ్చారు.మద్యం, మత్తు పదార్ధలను వీడి, మూఢ నమ్మకాలను విడనాడాలని మన జాతిని మనం కాపాడుకోవాలని ఇది మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షుడు వేముల వీరయ్య, వివిధ గ్రామాల సర్పంచ్లులు .మండల అధ్యక్షుడు భారత రాష్ట్ర సమితి చాట్ల పరశురామ్, రాజు నాయక్, బాసు నాయక్, వినోద, చంద్రునాయక్, రవి నాయక్,గొరిలిపాడు తండా, గ్రామ శాఖ తేజావత శ్రీనివాస్ నాయక్, వాడు నెంబర్ బానోత్ చోటి నాయక్ డీజే, సంజు నాయక్, బానోత్ సుదీర్ నాయక్ బాలాజీ నాయక్, శ్రీనివాస్ నాయక్, రాజ్ కుమార్ నాయక్, గోపి నాయక్, రామ్మూర్తి నాయక్, రామారావు నాయక్, సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ భక్తులు,ప్రెస్ మీడియా ఫోటోగ్రాఫర్స్, సోషల్ మీడియా అధ్యక్షుడు బాలకృష్ణ నాయక్, సైదులు నాయక్ పాల్గొన్నారు.

# నిధులు విడుదల చేయండి బాబూ..

**– నిరాహార దీక్షకు దిగిన సర్పంచులు – ఎంపీఓకు వినతి**





**బోనకల్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** బంగారు తెలంగాణ కాస్త బంగారం తాకట్టు పెట్టి పంచాయతీలను నడిపించే తెలంగాణ గా మారిపోయింది. గత ఎనిమిది నెలలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు ఇవ్వవలసిన నిధులు ఇవ్వకపోవడంతో గ్రామ సర్పంచులు పంచాయతీల నిర్వహణ కష్టతరమై పలు ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచులు ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ లకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఫ్ల కార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మండల పంచాయతీ అధికారి వెంకటసుబ్రహ్మణ్యం కు వినతిపత్రాన్ని అందించడం జరిగినది. సర్పంచ్ లకు సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, దొండపాటి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడంతో సర్పంచ్ లు ప్రయివేటు వ్యక్తుల దగ్గర వడ్డీలకు డబ్బులు తీసుకొని వచ్చి పంచాయతీ నిర్వహణ చేపడుతున్నామని, అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులు తమపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, దీనివల్ల సర్పంచులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి వెంటనే నిధులు విడుదల చేయాలని, పలువురు సర్పంచులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు మర్రి తిరుపతిరావు ,భాగం శ్రీనివాసరావు యర్రం శెట్టి సుబ్బారావు,ములకాలపు రవి, చిలక వెంకటేశ్వర్లు,కేతినేని ఇందు,ఆళ్ల పుల్లమ్మ,సాధినేని చంద్రకళ పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**ఖమ్మం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని పూలే ప్రాంగణంలో సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది . గొప్ప సంఘసంస్కర్త తన రచనలతో, పాటలతో సంచార జీవితం సాగిస్తున్న బంజారాలను ఒక దగ్గరకు చేరదీసి ప్రకృతి కి అనుగుణంగా ఎలా బతకాలో, సంఘటితంగా ఎలా ఉండాలో బోధనలు చేసిన మహానుభావుడు .అంతేకాకుండా ఆ రోజుల్లో మూఢనమ్మకాలు , జంతుబలులను వ్యతిరేకించినటువంటి సామాజిక సంస్కర్త . ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు రెండు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు . 8వ షెడ్యూల్లో బంజారాల భాష అయినటువంటి గోర్ బోలో ను పొందుపరచాలని , అలాగే ఫిబ్రవరి 15వ తేదీని సెలవు దినంగా ప్రకటించాలని , 10 కోట్లకు పైగా ఉన్న బంజారాలు ఇప్పటికీ దుర్భరమైన జీవితాన్ని గడుపుచున్నారు . వారికి కేటాయించిన బడ్జెట్ ను వారికే ఖర్చు చేయాలి , బంజారాలంతా ఐకమత్యంగా రాజ్యాధికార సాగాలని , సంత్ శ్రీ సేవాలాల్ ఆశయానికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు . అనంతరం.. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాదును రాజ్యాంగబద్ధంగా కఠినంగా శిక్షించాలని, అలాగే మనుస్మృతి ను ప్రస్తుత చలామణిలో ఉన్న భారత రాజ్యాంగ స్థానంలో కి తీసుకువచ్చే ప్రయత్నాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఇటువంటి ప్రయత్నాలను విరమించుకోవాలని హితవు పలికారు. మీరు ఇలాంటి ప్రజావ్యతిరేక కార్యక్రమాలను చేసినట్లయితే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్స్ అబ్దుల్ రెహమాన్, బద్రు నాయక్, పెరుగు వెంకటరమణ, ఆర్పిఐ పార్టీ నాయకులు నగరగంటి సంజీవరావు, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, కొట్టే సుధాకర్, కొరివి దయానంద్, తొగర రమేష్, నాగటి గోపాల్, ఐక్యవేదిక జిల్లా నాయకులు షేక్ నజీమా, షేక్ మస్తాన్, ఉపేంద్ర నాయక్ ,రమ్యశ్రీ, మంగ, పింగిలి రమ్య, సతీష్ నాయక్, బాలకోటి నాయక్, వీరన్న నాయక్, పెదపాక నాగభూషణం, మట్టి ప్రసాద్, బుద్ధిస్ బసవయ్య, శ్రీదేవ అఖిల్, శ్రీనివాస్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి



**తల్లాడ, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని కుర్నవల్లి సర్పంచ్ అయిలూరి లక్ష్మి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని కుర్రవల్లిలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారాన్ని ఏర్పాటు చేసి రెండు గంటలపాటు స్టడీ అవర్స్ నిర్వహిస్తుందన్నారు ప్రతి విద్యార్థి పరీక్షల సమయం దగ్గర అవుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఎక్కువ సమయం చదవాలన్నారు. కుర్నవల్లి పాఠశాల విద్యార్థులు మెరిట్ మార్కులు సాధించడం ద్వారా పాఠశాలలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులకు మంచి పేరు వస్తుందన్నారు. ప్రతి విద్యార్థి వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సేలం శ్రీనివాసరెడ్డి ఉప సర్పంచ్ పోతురాజు వెంకటయ్య శివారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా సంత్ సేవాలాల్ 284వ జయంతి వేడుకలు



**దమ్మపేట, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** మండల కేంద్రం లోని టిటిడబ్ల్యూర్జెసి కళాశాల ప్రాంగణంలో సంత్ సేవాలాల్ 284వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన వేడుకకు ముఖ్య అతిథిగా టి గురుకులం, అధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యాం కుమార్ పాల్గొని జయంతి ఉత్సవ కార్యక్రమలను నిర్వహించారు. సేవాలాల్ పటానికి పూల మాల వేసి భోగ్ భందరో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సేవాలాల్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరిస్తూ అందరూ సేవా, దయాగుణం కలిగి ఉండాలని అయన చూపిన ధర్మ మార్గం లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ లు కమలాకర్, బాలాజీ, ఉపాధ్యాయులు, ఉపద్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



**కొణిజర్ల, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామంలో సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం అమ్మపాలెం గ్రామంలో సేవలాల్ మహారాజ్ 284 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం భోగ్ బండారోను నిర్వహించి అమ్మపాలెం నుంచి కొనిజర్ల ఎమ్మార్వో ఆఫీస్ మరియు వెంకటాయపాలెం కలెక్టరేట్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీని తీయడం జరిగింది సేవాలాల్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కొణిజర్ల మండలం ఎమ్మార్వోకి అలాగే ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్‌కి కలిసి విజ్ఞప్తి పత్రంను అందించడం జరిగింది. ఈ యొక్క జయంతి ఉత్సవంలో అమ్మపాలెం సర్పంచ్ చిలుకూరి నాగేంద్రమ్మ రాజ్యాతండా సర్పంచ్ మూడ్ సురేష్ ఉమ్మడి అమ్మపాలెం రాజ్యాతండా గ్రామ ఎంపిటిసి బానోత్ అనూష కృష్ణ అమ్మపాలెం గ్రామ ఉపసర్పంచ్ కోసూరి భద్రమ్మ గ్రామ కార్యదర్శులు ఉపేందర్, రవీందర్ నాయక్ సేవాలాల్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, యువకులు ఈ జయంతి యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బట్టు నర్సింహారావు మృతి పార్టీకి తీరని లోటు

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** సీపీఐ పార్టీ సీనియర్ కార్యకర్త గట్టుమల్ల గ్రామ పంచాయతీ బట్టు నర్సింహారావు మరణించడం పార్టీ కి తీరని లోటని సీపీఐ రాష్ట్రకార్యదర్శి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం నాడు లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామములో నర్సింహారావు దశదిన కార్యక్రమంలో పాల్గొని అతని చిత్రపటానికి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింహారావు పార్టీలో చురుకైన పాత్ర పోషించాడని అతన్ని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, కంటెం శ్రీనివాసరావు, మాడెం ప్రసాద్, రాంబాబు, సత్యం కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి మార్కులే నాంది

## – జిల్లా కలెక్టర్ కే. శశాంక



**తొర్రూరు, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** అధ్యాపక వేత్తల్లో ఒకరైన తత్వ గురువు, మహర్షి, గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 284 వ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ వందేమాతరం ఫౌండేషన్ తొరూర్ వారి ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి టాలెంట్ టెస్ట్ 2023కు గాను వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13 కేంద్రాలలో టాలెంట్ టెస్ట్ ను నిర్వహించగా సుమారుగా 1270 మంది ఈ పరీక్షకు హాజరయ్యారని అత్యంత ప్రతిభ కనబరిచి ఎక్కువ మార్కులు సాధించిన 350 విద్యార్థిని విద్యార్థులకు 50 రోజులపాటు ఉచిత భోజన వసతి, అకామినేషన్, నైపుణ్యత గల ఉపాధ్యాయుల బోధన తోపాటు రివిజన్ టెస్టులు, మెయిన్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందన్నని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ కే శశాంక మాట్లాడుతూ విద్యార్థికి విజయం వరించిందంటే పరంపరంగా ముందుకు తీసుకెళుతుందని, పదవ తరగతి భవిష్యత్తుకు పునాది లాంటిదని, శిబిరం మనకు అద్దం లాగా చూపిస్తుందని, వాటిని అధిగమిస్తూ ఈ శిబిరం ద్వారా సక్సెస్ అవటమే ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ అన్నారు.ఈ దేశానికి గొప్ప పౌరులను అందించాలన్న సంకల్పంతో పనిచేస్తున వందేమాతరం ఫౌండేషన్ వారిని అభినందిస్తున్నానని, మీరు అనుకున్న విధంగా బలమైన కోరికలను నెరవేర్చుకునే దిశగా లక్ష్యాన్ని చేరుకొనుటకు విశిష్ట కృషి చేయాలని, పది సంవత్సరాల కష్టం జీవితాన్ని నిర్దేశిస్తుందని, ఓరియంటేషన్ ఎగ్జామ్ పద్ధతిలో సాధన చేయాలని ప్రణాళిక బద్దంగా ఉపాధ్యాయుల సూచన మేరకు ఎలా చదవాలనేది గ్రహించాలని వత్తిళ్లకు గురికాకూడదని, తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఒకరికి ఉపాధి కల్పించే విధంగా భవిష్యత్తులో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ అన్నారు.అనంతరం విద్యార్థులకు పెన్నులను అందజేస్తూ 10/10 ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి ఎల్ రమేష్, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్....

## – ఎమ్మెల్యే హరిప్రియా



**గార్ల, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** బంజార జాతి ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా అన్నారు. బుధవారంనాడు స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగ్ బండారు కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ ఏక్ జాత్, ఏక్ సాత్, ఏక్ గోర్, ఏక్ వాత్ అని సేవలాల్ మహారాజ్ నినాదమని, జనులందరూ ఒక్కటే, అందరం మనుషులమే, నీతి నిజాయితీగా, ద్వేషాలు లేకుండా, మనుషుల మధ్య తేడాలు వద్దు ప్రేమానురాగాలతో మెలగాలి, అందరికీ జ్ఞానాన్ని ప్రసాదించారు, మనుషుల మధ్య తారతమ్యాలు లేకుండా అందరూ కలిసిమెలిసి సోదర భావంతో జీవించాలి అని సేవలాల్ మహారాజ్ బోధించారన్నారని అన్నారు. ప్రజలు సిరి సంపదలతో పాడి పశువులు మరియు పంటలు బాగా పండాలని మహారాజ్ చెప్పేవారని ఇదే సేవాలాల్ మహారాజ్ గొప్పతనమని అని ఆమె అన్నారు.అనంతరం మహబూబాబాద్ జిల్లా జడ్పి చైర్ పర్సన్ ఆంగోత్ బిందు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ బంజారా జాతి శ్రేయస్సు కొరకై పుట్టిన వారని వారి బోధనలు ఒక్క బంజారా జాతికే కాకుండా హిందూ సమాజ శ్రేయస్సుకు



ఎంతో దోహదపడ్డాయని వారు చూపిన శాంతి, అహింస మార్గం అందరికి ఆదర్శనీయం అని వారి మార్గదర్శకత్వంలో నడచుకొని గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ ఆశయాల మేరకు గిరిజన జాతి ఔన్నత్యానికి తన వంతు కృషి చేస్తానన్నారు .సేవాలాల్ మహారాజ్ చెప్పినట్లుగా మగ, ఆడ అని తేడా లేకుండా బిడ్డలను చదివించి వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలని, మద్యం, మత్తు పదార్థలను వీడి, మూఢ నమ్మకాలను విడనాడాలని బంజారా జాతిని కాపాడుకోవాలని ఇది మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎంపీపీ శ్రీ మూడ్ శివాజీ చౌహాన్, గార్ల మండల భారత్ రాష్ట్ర సమితి అద్యక్షులు గంగవత్ లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటీసి శీలంశెట్టి రమేష్, తహశీల్దారు రాము, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు మోతిలాల్, బంజారా పూజారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**గార్ల, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** మండల పరిధిలోకి పలు గ్రామాలలో ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా హరిసింగ్ నాయక్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. బుధవారంనాడు ఉపాధి హామీ పథకం క్రింద పూసల తండ, మూడు తండ ,రాంపురం గ్రామాలలో మంజూరు అయిన సిసి రోడ్లకు ఎమ్మెల్యే హరిప్రియా జడ్పి చైర్ పర్సన్ ఆంగోత్ బిందులు శంకుస్థాపన చేశారు.అనంతరం పులిగుట్ట తండా వార్డు సభ్యులు బాదావత్ రజిత భర్త రామారావు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికెళ్లి పరామర్శించే ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రైతుబంధు సమితి అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య మోతిలాల్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్



బానోత్ అమర్ చంద్, మర్రిగూడెం సర్పంచ్ భూక్య బుజ్జి, గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, పుల్లూరు సర్పంచ్ మాలోత్ జ్యోతి శంకర్ నాయక్, శేరిపురం సర్పంచ్ ధరావత్ సక్రు నాయక్, బాలాజీ తండా సర్పంచ్ రత్నావత్ శంకర్, మండల ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మనం
మహబూబాబాద్

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



**కొత్తగూడ, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ అంబరీష్ అన్నారు మండలంలోని పొగుళ్లపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు కంటి వెలుగు కార్యక్రమ తీరు తెన్నులపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్షల కోసం వచ్చేవారికి సరైన అవగాహన కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు అనంతరం వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారుఈ కార్యక్రమంలో కంటి ప్రోగ్రాం మెడికల్ ఆఫీసర్ కుసుమ సరిత పీహెచ్ సీ డాక్టర్ శివప్రసాద్ సూపర్ వైజర్ బోయిని బోయిని ఆంజనేయులు ఆప్తోమెట్రిస్ట్ దేవర శ్యామ్ డిఈఓ స్వామి హెల్త్ అసిస్టెంట్ శ్రవణ్ కుమార్ అరుణ విజయ ఏఎన్ఎం ప్రియాంక స్టాఫ్ నర్స్ ప్రీతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని రోగులకు పండ్ల పంపిణీ



**గార్ల, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి):** సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని సంజీవ్ నాయక్ యువసైన్యం మండల అధ్యక్షుడు గుగులోత్ సాయికుమార్ ఆద్వర్యంలో బుధవారం గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రోగులకు వైద్య సిబ్బందికి పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవుడైన శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను రాష్ట్ర మంతటా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. గార్ల మండల కేంద్రములో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి స్థలం కేటాయించి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సి సూపర్ డెంట్ డాక్టర్ రాజేష్,డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ జ్యోతి, శివాజీ,ఈశ్వర్, శ్రీను, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతిని పురస్కరించుకొని గిరిజన సాధువులు బోగ్ బండారో ను అంగరంగ వైభవంగా నిర్వహించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది.ఎద్దుల బండితో ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ గిరిజనులతో కలసి భారీ ఉరేగింపుగా శోభా యాత్ర నిర్వహించారు. జై సేవాలాల్ నామ స్మరణతో పట్టణ ప్రాంతాన్ని గిరిజనులు మారుమ్రోగించారు.ఈ ఊరేగింపులో గిరిజన సంప్రదాయ పాటలకు ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ దంపతులు నృత్యాలు చేసి ఆహూతులను విశేషంగా అలరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ... గిరిజనుల హృదయాల్లో కొలువుదీరిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజన సంస్కృతి సంప్రదాయాల తోపాటు తన తాత్విక చింతనతో సన్మార్గంలో నడవాలని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. దురాలవాట్లు మాని అహింసా మార్గంలో ధర్మంగా సత్ప్రవర్తనతో జీవించాలని బోధించిరన్నారు. వన్యప్రాణుల పట్ల కరుణ చూపి తోటి వారిపట్ల స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినముగా ప్రకటించి, సేవాలాల్ జీవిత చరిత్రను భావితరాలకు తెలియచేసేందుకు పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతమహాలక్ష్మి, ఆర్ డి ఓ కొమురయ్య,కమిషనర్ ప్రసన్న రాణి, జెడ్పిటిసి నునావత్ ప్రియాంక ,ఎంపీపీ లు మౌనిక ,సుజాత ధరావత్ వెంకన్న, చాంప్ల నాయక్ పాల్గొన్నారు

# ఘనంగా సేవాలాల్ 284వ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్) :** సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో శనిగపురం ఆలయ కమిటీ వారు బుధవారం శనిగపురం సేవాలాల్ గుడి వద్ద ఘనంగా సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలు కార్యక్రమం నిర్వహించారు సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని అలాగే జయంతి నిధులు దుర్వినియోగం కాకుండా అందరికీ చేరేలా వెంటనే విడుదల చేయాలని, సేవాలాల్ మహారాజ్ కారణజన్ముడని జాతిని ఏకం చేయాలని తపన బోనిన గొప్ప మహానుభావుడని కొనియాడారు నూతనంగా నిర్మిస్తున్న గుడికి అందరూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చినందుకు వారికి పేరుపేరునా వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో హాజరైన హరినాయక్ 50 వేలు, నెహ్రూ నాయక్ 50 వేలు, శనిగపురం గ్రామ పెద్దలు కమ్లు నాయక్ 1,16000 తమ వంతు విరాళంగా గుడిని అభివృద్ధి చేయడానికి ప్రకటించారు ఈ కార్యక్రమంలో మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, డాక్టర్ నెహ్రూ, డాక్టర్ మురళి, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్, శనిగాపురం మాజీ సర్పంచ్ గుగులోతు రాజు, తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ హరి సింగ్ ,పదో వార్డ్ కౌన్సిలర్ శీను, మాజీ సర్పంచ్ ఎలదండి వెంకటరెడ్డి, తోట మల్లయ్య,బొమ్మ రాజ్ కుమార్ స్వామి, బిక్షం, రాము, బావసింగ్, కరుణావత్ వెంకన్న, వీరన్న మాజీ కౌన్సిలర్ లక్ష్మి, దేవి, మురళీధర్ రెడ్డి, మారని వెంకన్న, చిట్టి మల్ల శీను వెంకటాద్రి రవీందర్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు హనుమ నాయక్ జిల్లా అధ్యక్షులు గుగులోతునందులాల్ నాయక్ నాయకులు సురేష్ నాయక్ రాంబాబు నాయక్ దిలీప్ నాయక్ రెడ్డి నాయక్ పద్మాబాయి గ్రామ పెద్దలు తండా పెద్దలు మహిళలు చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని మహారాజ్ ఆశీస్సులు పొందారు.

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి):** ఇంటర్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి అధ్యక్షతన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు 19 థియరీ, 44 ప్రాక్టికల్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 3745 మంది జనరల్ కాగా, 8230 ప్రాక్టికల్స్ కు హాజరవుతున్నట్లు ఇంటర్ విద్యాశాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. ఫిబ్రవరి 15వ తేదీ నుండి ప్రాక్టికల్స్ ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కు ఇంటర్ విద్యాధికారి వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మార్చ్ 15వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీవరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు.ఆర్టీసీ అధికారులు బస్ లను సకాలంలో నడపాలని, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు శానిటేషన్ చేపట్టాలని, త్రాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. వైద్య శాఖ శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షిస్తుందన్నారు.12 పోలీస్ స్టేషన్ పరిధిలో 12 రూట్ లకు పోలీస్ శాఖ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా సిబ్బందితో ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు అందించడం, జవాబుపత్రాలు ప్యాకింగ్ పటిష్టంగా సిసి కెమెరాల పర్యవేక్షణలో చేపట్టాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ లతో సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఇన్విజిలేటర్స్ అదనంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ విద్యాశాఖ అధికారి రామారావు విద్యుత్ శాఖ అధికారి నరేష్ పంచాయతీ అధికారి ధన్ సింగ్ పోస్టల్ సూపర్డెంట్ రామచందర్ ఆర్టీసీ సూపర్డెంట్ ఎండి అజీముద్దీన్, పోలీస్ శాఖ వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గార్ల కమ్యూనిటీ ఆస్పత్రిపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

## – సూపరింటెండెంట్ రాజేష్



**గార్ల, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిపై తప్పుడు ప్రచారం మానుకోవాలని ఓ పత్రికలో వచ్చిన తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజేష్ అన్నారు. బుధవారం స్థానిక ఆసుపత్రిలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న ఆర్ పద్మ తన ఎడమ తొంటిపై చీము గడ్డ కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిందని డాక్టర్ మహిరాజ్ చిన్నపాటి శాస్త్ర చికిత్స చేసి చీముగడ్డను తొలగించగా శాస్త్ర చికిత్స నిమిత్తం 5 రోజులపాటు ఐవి యాంటీబయటి ఇంజక్షన్ టెక్సీంమ్ తో పాటు డైక్లోఫినాక్ పెయిన్ కిల్లర్ ఇంజక్షన్, ఎసిడిటీకి ఫాంటాక్రోజోన్ ఇస్తూ డ్రస్సింగ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 14 న డాక్టర్ హనుమంతరావును సంప్రదించగా బీపీ చూసి డ్రస్సింగ్ తో పాటు రోజు వేయాల్సిన ఇంజక్షన్లు వేయమని నర్స్ కు సిఫార్సు చేయగా ఇంజక్షన్ వేసిన కొద్దీ సేపటికి పద్మ స్పృహ తప్పినట్టు గ్రహించి బీపీ చూడగా 197/123 ఉండగా ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న ఎండి శ్రీనివాస్, కార్డియాలజిస్ట్ డాక్టర్ అశోక్ లు పరీక్షించి నాలుక కింద నిప్రోగ్లిసెలిమ్ మాత్ర పెట్టి లాసిక్స్ ఇంజక్షన్ ఇవ్వగా ఆమె స్పృహలోకి వచ్చిందని మెరుగైన వైద్యం నిమిత్తం అంబులెన్స్ సహాయంతో ఆక్సిజన్ అందిస్తూ ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు. ఐతే విషయం తెలుసుకోకుండా ఓ పత్రికలో అసత్య ప్రచారాలు చేయడంపై సూపరింటెండెంట్ రాజేష్, డాక్టర్ హనుమంతరావు, నర్స్ రమలు మండిపడ్డారు. అసత్య ప్రచారాన్ని వారు ఖండించారు. పేషంట్ పద్మకు అసలు మత్తుమందు ఇవ్వనేలేదని, అమెతోపాటు మరో ముగ్గురికి మత్తుమందు ఇచ్చినట్టు అసత్య ప్రచారం చేయడం సరికాదని అన్నారు. మత్తుమందు కేవలం ఆపరేషన్ కు మాత్రమే ఉపయోగిస్తారని ఆమెకు కేవలం పెయిన్ కిల్లర్, యాంటీబైటిక్, యాసిడిటి కి సంబంధించిన ఇంజక్షన్లు మాత్రమే ఇచ్చామని డాక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. పేషంట్ వయస్సు రిత్యా, నొప్పి కారణంగానే ఆమెకు బీపీ పెరిగిందని దాని కారణంగా ఆమెకు మైకం కమ్మి సృహ కోల్పోయిందని తెలిపారు. పేషంట్ కోమాలోకి వెళ్లలేదని ఆమె పరిస్థితి ప్రస్తుతం క్షేమంగానే ఉందని తెలిపారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్....

## – జిల్లా కలెక్టర్ కె.శశాంక.



**మహబూబాబాద్, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి) :** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు.బుధవారంనాడు జిల్లా కలెక్టరేట్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను కలెక్టర్ శశాంక ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ 284 జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. 283 సంవత్సరాల నుండి వ్యక్తి జయంతిని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామంటే ఆ వ్యక్తి యొక్క విశిష్టతను తెలియజేస్తుందని, ఒక ఊరి నుండి మరొక ఊరుకు బంజారా జాతి ఊర్లు వలస వెళ్లే పరిస్థితుల్లో వారి జీవన శైలిని క్రమపద్ధతిలో పెట్టిన మహోన్నత వ్యక్తి శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అని, ప్రభుత్వం గుర్తించి అధికారికంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించుకోవడం ఆయన జీవిత సారాంశాన్ని ఎక్కువ మందికి వారి విలువలు, స్ఫూర్తిని అందించడం, ఇతరులకు తెలియజెప్పాలని ఏ జాతి అయిన విలువల కోసం తపించే మహనీయులను స్మరించుకుని ఆవశ్యకత ఉందని కలెక్టర్ అన్నారు.

# గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉండాలి

## – డిడబ్ల్యూఓ పూల నర్మద



**మరిపెడ, ఫిబ్రవరి 15 (మనం న్యూస్):** గర్భిణీ స్త్రీలు పండ్లు పాలు గుడ్లు ఇతర న్యూట్రిన్స్ పదార్థాలు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని జిల్లా ప్రజా పరిషత్ ఉప నిర్వాణ అధికారి పూల నర్మద సూచించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపీపీ గూగులోత్ అరుణ రాంబాబు, జెడ్పిటిసి సభ్యురాలు తేజవత్ శారద రవీందర్, డి డబ్ల్యు ఓ నర్మద లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా బాలవికాస స్వచ్ఛంద సంస్థ స్పాన్సర్ తో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిన్ , పండ్లు పంపిణీ చేశారు. సమాజంలో స్త్రీలకు ఎదురవుతున్న సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. పుట్టబోయే బిడ్డ రక్తహీనత లోపంతో కాకుండా బలంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పాటించాలని వారికి సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మరిపెడ ఐసిడిఎస్ సి డి పి ఓ శిరీష, బాలవికాస సంస్థ ప్రోగ్రాం మేనేజర్ మంజుల రెడ్డి, మండల కోఆర్డినేటర్ అండ్ మరిపెడ మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ గంధసిరి ఉపేంద్ర లింగమూర్తి, మరిపెడ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు ఎం శ్రీలత, ఎల్ కవిత, జి రాణి, ఆర్ సుధా, ఎం విజయ, ఆర్ విజయ, విజయలక్ష్మి, నీరజ, పద్మ, అంగనవాడి టీచర్లు, గర్భిణీ స్త్రీలు, తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా వేట వెంకటేశ్వర స్వామి ముఖద్వారం మండపంల ప్రారంభోత్సవం



**గార్ల, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి):** మర్రిగూడెం సమీపంలో వెలసిన వేట వెంకటేశ్వర స్వామి ఆలయ పున నిర్మాణంలో భాగంగా నిర్మించిన ఆలయ ముఖ ద్వారం మండపాలను ఇల్లందు శాసన సభ్యురాలు హరిప్రియ హరి సింగ్ నాయక్ ఘనంగా ప్రారంభించారు మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పులి గోపాల్ రెడ్డి ప్రమీల రెడ్డి దంపతులు ఆలయ పునరుద్ధరణకు ఒక కోటి 25 లక్షలు ఇచ్చినందుకు ఎమ్మెల్యే హరిప్రియ అభినందించారు అనంతరం ఆలయ అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కండ్లరా తిలకించారు ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా మహబాద్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ ఆంగోత్ బిందు,ఎంపిపి మూడు శివాజీ చౌహాన్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మిబాయి, దేవాదయ శాఖ ఇన్స్పెక్టర్ నందనపు కవిత, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రైతుబంధు సమితి అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య మోతిలాల్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్, మరియు కమిటీ సభ్యులు, రమేష్ బాబు, జిత్తు అగర్వాల్, శ్రీనివాస్ గుప్తా, మర్రిగూడెం సర్పంచ్ భూక్య బుజ్జి, గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, పుల్లూరు సర్పంచ్ మాలోత్ జ్యోతి శంకర్ నాయక్, శేరిపురం సర్పంచ్ ధరావత్ సక్రు నాయక్, బాలాజీ తండా సర్పంచ్ రత్నావత్ శంకర్, పాల్గొన్నారు.